


19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 15


## ప్రజావాణి అర్జీలకు

# సత్వర పరిష్కారం చూపాలి

### జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కా రానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో

### ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే

## సంబంధిత అధికారులు స్పందించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో అందజేసిన అర్జీలపై జిల్లాకు చెందిన సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేకంగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జి.జితేందర్‌రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారిలతోకల్సి ప్రజలవద్దనుంచి నేరుగా అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దివ్యాంగులు, వయో వృద్ధుల వాట్సాప్ నెంబర్ ద్వారా వచ్చే వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,

మిగతా 2లో

# నాణ్యతతో, వేగంగా పనులు పూర్తి చేయాలి

### ఆల్విన్ కాలనీలో రూ.70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ గోవిందు హోటల్ చౌరస్తా వరకు రూ.70 లక్షల అంచనావ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ , జీహెచ్ఎంసీ ఈఈ గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టనున్న ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు పనులతో కాలనీ వాసులకు నేటితో ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడతామని గాంధీ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సీఎం మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతోనే జరగాలని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని గాంధీ పునరుద్ఘాటించారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌తో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధి

- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కృషితో ప్రత్యేకంగా రూ 3.6 కోట్లు నిధులు మంజూరు
- అదనంగా కార్పొరేటర్ బడ్జెట్ 1 కోటి రూపాయలు మంజూరు
- వాజ్ పేయినగర్, జేకే కాలనీలలో రూ 25 లక్షలతో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి భూమి పూజ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రత్యేకంగా మంజూరైన నిధులతో వినాయక్ నగర్ డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కార్పొరేటర్? క్యానం రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. తన ప్రత్యేక శ్రద్ధ, చొరవతో జీహె చచవతీతీచంసీ నుంచి మంజూరైన 3.6 కోట్ల రూపా యలతో పాటుగా, ఇటీవల అదనంగా జీహెచ్ఎంసీ కార్పొరేటర్లలకు ఇచ్చిన మరో కోటి రూపాయలు మొత్తం రూ 4.6 కోట్ల నిధులతో వినాయక్ నగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో అభివృద్ధి పనులు ప్రారంభం కాబోతున్నాయని కార్పొరేటర్ వెల్లడించారు. ఇందులో భాగంగా సోమ వారం 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ పనులకు కార్పొరేటర్ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. వాజ్?పేయినగర్? లో రూ 9 లక్షలతో కమ్యూనిటీ హాల్?తో పాటు జేకే కాలనీలో రూ 16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్? పనులను కార్పొరేటర్ రాజలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజల ఇబ్బందులను గమనించి, అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి చేస్తున్నానని ఆమె చెప్పారు. వివిధ కాలనీలలో తను అనునిత్యం పర్యటి స్తూ, నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరి ష్కారా నికి తగిన చర్యలు తీసుకోవ డం జరిగిందని ఆమె తెలిపా రు. ఇందులో భాగంగానే జీహెచచవతీతీచంసీ కమిషనర్ కు తాను ప్రతిపాదనలు పంపి ఎండార్స్ చేయగా ప్రత్యేకం గా రూ 3.6 కోట్లు నిధులు మంజూరై నాయని ఆమె చెప్పారు. జిహెచచవతీతీచంసి కమిషనర్? ఆమోదంతో తీసుకొచ్చిన బడ్జెట్?లో భాగంగా వినాయక్? నగర్ డివిజన్?లోని వాజ్?పేయి నగర్? కమ్యూనిటీ హాల్?తో పాటు జేకే కాలనీ ఆర్?సీసీ పైప్?లైన్?, సిసి రోడ్? పనులు ప్రారంభం కావటంతో ఎన్నో సంవత్సరాలుగా తమ కాలనీలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కావటంతో ఆయా కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నా రని, తన ప్రత్యేక కృషి, శ్రద్ధ, పట్టుదలతో తన హయంలో ఈ పనులు పూర్తి కానుండ టం ఆనందంగా ఉందని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్ర మాలలో బీజేపీ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం. బాలింగం, మాజీ కౌన్సిలర్లు డాక్టర్ నర్సింహ గౌడ్, గౌలికర్ ఆనంద్, కాలనీ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, సాయిసురేష్, రాహుల్, రవి స్వామి, బీజేపీ నాయకులు మంగేష్,ఓం ప్రకాష్, సంతోష్, సుమలత, తిరుమల, మల్లేష్ యాదవ్, నవీన్, సాయి సురేష్, జగదీష్,శృకేష్, సోమంద్, శ్రీనివాస్, మల్లేష్,వెంకటయ్య, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, నరేష్, నాదం, సిద్ధి రాములు, కృష్ణ, రఫిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ అడ్మిన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన టి. అన్నపూర్ణ, ఐపీఎస్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ఐపీఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ సీపీ ఎం. రమేష్, ఐపీఎస్.,ను మర్యాదపూర్వకంగా కలిశారు.2007 లో డైరెక్ట్ డీఎస్పీగా ఎంపికైన అన్నపూర్ణ, 2013లో కన్ఫర్డ్ ఐపీఎస్ అయ్యారు.ఇంతకుముందు ఆమె విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్ ఎస్పీగా, ఇన్?చార్జ్ డీఐజీగా సేవలందించారు. వికారాబాద్ ఎస్పీగా, కరీంనగర్ అడిషనల్ ఎస్పీగా, పీటీసీ వరంగల్?లో, మంగళగిరి--గుంటూరు డీఎస్పీగా, చిత్తూరు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు.



# చిలకలగూడా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి రక్షిత కె. మూర్తి (ఐపిఎస్)




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కె. మూర్తి, ఐపిఎస్ చిలకలగూడ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. డివిజన్లోని అన్ని పట్రో కార్లు, బ్లూకోల్ట్స్ వాహనాలను పరిశీలించి, ఏడీ డ్రిల్ కిట్‌కు సంబంధించిన వస్తువులను తనిఖీ చేశారు. ట్యాబ్స్‌ను, వాహనాల స్థితిని, పాపిలాన్ పరికరాలను చెక్ చేశారు. గ్రేవ్ క్రైమ్ సీడీ ఫైళ్లు మరియు రౌడీ షీటర్ల రికార్డులను కూడా పరిశీలించారు. అలాగే అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి తగిన సూచనలు ఇచ్చారు. సిబ్బంది ఎలాంటి అవినీతి కార్యకలాపాలలో పాల్గొనకూడదని హెచ్చరించారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని, కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించి ప్రజల మెప్పును పొందాలని, 100 డయల్ కాల్ గాని, ఇతర సమస్యలు ప్రజల నుంచి వచ్చినప్పుడు వెంటనే స్పందించాలని వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిటీషనర్‌తో మర్యాదగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో కె. శశాంక్ రెడ్డి, ఏసీపీ, చిలకల గూడా, బి. అనుదీప్, ఎస్‌హెచ్‌ఓ, చిలకలగూడా, ఎల్. మధు బాబు, డిఐ, చిలకలగూడా మరియు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచచవతీతీచడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచచవతీతీచంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 విన్నపాలు ,ఫిర్యాదులు అందాయి. జిహెచచవతీతీచంసి పరిధిలోని 12 జోన్లలో మొత్తం 168 అర్జీలు వచ్చాయి. అందులో శంషాబాద్ జోన్ వ్యాప్తంగా 53, మల్కాజ్గిరి జోన్ ఆఫీస్ లో 32, కుత్బుల్లాపూర్ జోన్ ఆఫీస్ లో 23, కూకట్ పల్లి జోన్ ఆఫీస్ లో 17, శేరిలింగంపల్లి జోన్ ఆఫీస్ లో 11, ఎల్బీనగర్ జోన్ ఆఫీస్ లో 8, రాజేంద్రనగర్ జోన్ ఆఫీస్ లో 7, సికింద్రాబాద్ జోన్ ఆఫీస్ లో 6, గోల్కొండ జోన్ ఆఫీస్ లో 5, ఉప్పల్ జోన్ ఆఫీస్ లో 4, చార్మినార్ జోన్ ఆఫీస్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతాయారు, పంకజ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి సి పి శ్రీనివాస్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ రజినీకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, అడిషనల్ సి సి పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే

# సంబంధిత అధికారులు స్పందించాలి



**మొదటి పేజి తరువాయి :**అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ దరఖాస్తుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై ఏలాంటి జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి సమస్యలను పరిష్కరించి,అట్టి వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో ఆప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. 10వ తరగతి,ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో నియమించిన ప్రత్యేక అధికారులు,పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాలు నిరంతరం పర్యటించి, పాఠశాలల్లో విద్యా బోధన విధానాన్ని పరిశీలించి, గ్రేడింగ్ విధానంపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఆమె సూచించారు. ప్రధానంగా ఉత్తీర్ణత శాతం పెరిగేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆమె తెలిపారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం, గృహ నిర్మాణ శాఖ పి.డి. అశోక్ చక్రవర్తి,సి.పి.ఓ. డా. సురేందర్, లా ఆఫీసర్ శ్రీధర్,డిఎంహెచ్ఓ డా. వెంకటి, దివ్యాంగ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు కోటాజీ,ఇలియాస్ అహ్మద్, జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. పవన్‌కుమార్,జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల అధికారులు, ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొంగర కలాన్ కలెక్టర్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వర్గీయ కనకంటి అభిలాష్ జ్ఞాపకార్ధం వారి తండ్రి కనకంటి రమేష్ కొంగర కలాన్‌లోని కలెక్టర్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ అందజేశారు. ఈ మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ నాతాని చేతుల మీదుగా వారు దానిని ప్రారంభించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాతోటి సిబ్బంది కి ఉపయోగపడుతుందన్న సంకల్పంతో వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేసినట్లు ఈ సందర్బంగా కనకంటి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయి.. డిసిపి రితిరాజ్

**- కూకట్‌పల్లి ఆర్‌టీఓ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం - 250 మందికి పైగా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లకు హెల్మెట్ల పంపిణీ**






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్‌పల్లి ఆర్‌టీఓ కార్యాలయం ఆధ్వర్యంలో బాలానగర్ హెచ్ ఎల్ కళ్యాణమండపం లోనిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మందికి పైగా ప్రజలు, పాఠశాల విద్యార్థులు, వాహనదారులు, ప్రమాద బాధితులు పాల్గొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రజలకు డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ హెల్మెట్లను పంపిణీ చేసి, రహదారి భద్రతపై బలమైన సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అడిషనల్ డీసీపీ వీరన్న, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు, బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కుడిపూడి సుబ్బారావు దశదిన కర్మకు ఘన నివాళులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు ఫౌండర్ ట్రస్టీగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సేవకు జీవితాంతం అంకితమైన కుడిపూడి సుబ్బారావు దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ శ్రీ మాధవరం కాంతారావు , జిల్లా కో కన్వీనర్ పద్మయ్య పాల్గొని కుడిపూడి సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుడిపూడి సుబ్బారావు ఆధ్యాత్మిక రంగంలోనే కాకుండా సామాజిక సేవలోనూ విశేష సేవలందించారని గుర్తుచేశారు. వీరాంజనేయ స్వామి ఆలయాన్ని భక్తుల కేంద్రముగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, కుటుంబ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుడిపూడి సుబ్బారావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.

# 25 రోజులుగా నీటి సరఫరా లేక ఇబ్బందులు

**- వాటర్ వర్క్స్ అధికారులకు వినతి - పరిష్కారం లేకపోతే ధర్నా: రంగారావు హెచ్చరిక**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, రామకృష్ణ నగర్ రిక్షా పుల్లర్స్ కాలనీల్లో నెలరోజులకు పైగా కొనసాగుతున్న తాగునీటి సమస్యపై స్థానిక నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , డీజీఎం శివ, మేనేజర్ ప్రియాంక లను కలిసి వినతి పత్రం అందజేశారు. రామకృష్ణ నగర్, రిక్షా పుల్లర్స్ కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్ తదితర ప్రాంతాల్లో గత 25 రోజులుగా సరైన నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ, సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల దైనందిన జీవితం అస్తవ్యస్తమవుతోందని, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించకపోతే అన్ని కాలనీల ప్రజలను కలుపుకొని వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు, యూసఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డవ్ సాఫ్ట్ లిమిటెడ్ ఎఐ- పవర్డ్ మల్టీ-ఛానల్

**కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్ అయిన సిపాస్ 2.0ను ప్రారంభించింది**

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: అభివృద్ధి చెందుతున్న క్లౌడ్-కమ్యూనికేషన్స్, ప్రొవైడర్ అయిన డవ్ సాఫ్ట్ లిమిటెడ్, ఏకీకృత కమ్యూనికేషన్ పర్యావరణ వ్యవస్థ ద్వారా ఎంటంప్రైజెస్‌లు కస్టమర్ ఎంగేజ్ మెంట్‌ను సరళీకృతం చేయడానికి, ఆటోమేట్ చేయడానికి స్కేల్ చేయడానికి సహాయపడటానికి రూపొందించబడిన ఏఐ-పవర్డ్ కమ్యూనికేషన్ ప్లాట్ ఫామ్ సిపాస్2.0 ను ప్రారంభించినట్లు ప్రకటించింది. సిపాస్ 2.0 వాట్సాప్, ఎస్ఎంఎస్, ఆర్సిఎస్, ఇన్‌స్టాగ్రామ్, వాయిస్,ఇమెయిల్ ఏఐ- ఆధారిత బాట్ లను ఏకీకృత వాలెట్ ద్వారా ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకువస్తుంది. అధునాతన ఎంటర్‌ప్రైజ్ అవసరాల కోసం, సిపాస్ 2.0 వ్యాపారాలు పునరావృత ప్రశ్నలను నిర్వహించగల, మద్దతు బృందాలకు సహాయం చేయగల వర్క్‌ఫ్లోలను ఆటోమేట్ చేయగల వారి స్వంత ఏజెంట్ ఏఐ నిర్మించడానికి అనుమతిస్తుంది. ఏజెంట్లు సూచించిన ప్రతిస్పందనలు, సంభాషణ సారాంశాలు తెలివైన రూటింగ్‌తో మద్దతు ఇస్తారు, ఉత్పాదకత కస్టమర్ అనుభవాన్ని స్కేల్‌లో మెరుగు పరచడంలో సహాయపడతాయి.ప్రారంభంపై వ్యాఖ్యానిస్తూ, డవ్ సాఫ్ట్ లిమిటెడ్ డైరెక్టర్ రాహుల్ భానుశాలి, "సిపాస్ 2.0తో, కార్యాచరణ సామర్థ్యం కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఎఐని ఉపయోగిస్తున్నప్పుడు వ్యాపారాలు కమ్యూనికేషన్‌ను సరళీకృతం చేయడం లో సహాయపడటంపై దృష్టి కేంద్రీకరించబడింది. ప్లాట్‌ఫారమ్ బహుళ ఛానెల్‌లు, తెలివైన వర్క్‌ఫ్లోలు ఏ ఐ -ఆధారిత సాధనాలను కలిపి సంక్లిష్టతను తగ్గించే విధంగా ఎంటర్‌ప్రైజెస్ కోసం స్కేలబుల్ వృద్ధికి మద్దతు ఇచ్చే విధంగా అందిస్తుంది." డవ్ సాఫ్ట్ లిమిటెడ్ ప్లాట్‌ఫామ్ ఆవిష్కరణ, భద్రత మరియు ఇంటెలిజెన్స్-నేతృత్వంలోని కమ్యూనికేషన్ సామర్థ్యాలలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తోంది, అభివృద్ధి చెందుతున్న వ్యాపార కమ్యూనికేషన్ అవసరాలను తీర్చడానికి సంస్థలు, టెలికాం ఆపరేటర్లు మరియు సాంకేతిక భాగస్వాములతో దగ్గరగా పనిచేస్తోంది. భారతదేశం మరియు అంతర్జాతీయ మార్కెట్లలో విశ్వసనీయత, సమ్మతి, పారదర్శకత మరియు నమ్మకం అత్యంత ముఖ్యమైన మిషన్-క్రిటికల్ వినియోగ కేసులకు మద్దతు ఇవ్వడానికి దీని పరిష్కారాలు నిర్మించబడ్డాయి.

## విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సల్వాచారి అధ్యక్షతన విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను హస్తినాపురం డివిజన్ జడ్పీ రోడ్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వరంగంటి విష్ణుమూర్తి చారి, గౌరవ అధ్యక్షులు వెంకటాచారి, సంఘ వ్యవస్థాపకులు టీ బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు మధుచారి ప్రధాన కార్యదర్శి ఎల్ రవీంద్ర చారి మరో ప్రధాన కార్యదర్శి ఎం వెంకటాచారి కోశాధికారి శంకరాచారి, కోశాధికారి ఎం కుమార్ చారి, గౌరవ సలహాదారు,, వి సత్యనారాయణ చారి, గౌరవ సలహాదారు ఎం చంద్రమౌళి చారి విష్ణు చారి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి డివిజన్ బూత్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా ఘనంగా జన్మదిన వేడుకలు

## వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆశీస్సులు, శాలువాతో సన్మానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్‌పల్లి డివిజన్ బూత్ అధ్యక్షులు మందుమూల సంతోష్ గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు సంతోష్ గుప్తాను శాలువాతో సన్మానించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేస్తున్న యువ నాయకులకు ఇలాంటి సందర్భాలు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్ర శర్మ, మంజునాథ్ తదితరులు పాల్గొని సంతోష్ గుప్తాకు శుభాకాంక్షలు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:: HYDERABAD**

0.S.NO. 40 OF 2026

BETWEEN:

1.Smt. Kadambi Jayanthi w/o.Late. Kadambi Narasimha Srinivasan, aged 66 years, Occ: House Hold, Add: R/o Plot No. 303 Ahalya Enclave Street no. 12 near oxford school Himyatnagar, Hyderabad TS - 500029,

2. Kadambi Swetha K S D/o Late. Kadambi Narasimha Srinivasan, aged : 38 years, Occ: Private service, Add: R/o Plot No. 303 Ahalya Enclave Street no. 12 near oxford school Himyatnagar, Hyderabad TS - 500029, ...PLAINTIFFS

AND

1. The Tahsildar Himayatnagar Mandal,
2. All Concerned ...DEFENDANTS

To,
All Concerned. D2

Whereas, the above named plaintiffs filed the above suit to declare them as legal heirs of Late. Kadambi Narasimha Srinivasan and suit is posted on 09-02-2026 at 10:30 AM for your appearance. For any Objections / Claims, If no objections are received on the said date, the matter will be decided on merits.

(BY ORDER OF COURT)
M/s. **K. VENUGOPALA CHARY AWALA VINEETA**
Advocates
Office at : Flat No. 2 Block,- 4, HIG(OG) , APHB, Baghlimgampally, Hyderabad. Telangana state.
Cell: 9398274811

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT AT : UPPAL**

O.S.No. 1427 OF 2025

Between:
Eedha Saidulu & 2 others .. Petitioner/Plaintiffs

A N D

The Thahasildar
Ghatkesar Mandal & others
All concerned .. Respondent/Defendants

N O T I C E

The plaintiffs herein had filed the above suit for declaration to declare them as legal heirs of Late Eedha Aravind S/o Saidulu, who died on 02-05-2024 against the Thahasildar Ghatkesar Mandal and all concerned. The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 12-02-2026.

Hence, if any one got any objection, are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.

Hence this notice.
(By Order of the Court)
**GALI VASUDEVA RAO,**
Advocate
Office at: 221, II floor, LPT Market, Chandrapuri Colony, L.B Nagar, R.R Dist- 500 074.
Cell: 9550562341

# రక్త దానానికి యువత ముందుకు రావాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రక్త దానానికి యువత ముందుకు రావాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా పిలుపునిచ్చారు. అగర్వాల్ సమాజ్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బీబీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో, శ్రీ విద్యా నికేతన్ స్కూల్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు సత్యనారాయణ జీ ఫోగ్లా, ఉపాధ్యక్షులు నందా అగ్రవాల్, మంత్రి అశోక్ జాలన్, సహమంత్రి అంకుర్ బంసల్, సలహాదారు రామావతార్ గుప్తా, మనోజ్ గోయల్, మనీష్ అగ్రవాల్, సభ్యులు హనుమాన్ ప్రసాద్ భాల్వాలే, సంజయ్ గోయల్ భాల్వాలే, సభ్యులు అభిషేక్ అగ్రవాల్, గోవింద్ రాజ్ అగ్రవాల్, లోకేష్ పిట్టి, శ్యామ్ అగ్రవాల్, సురేష్ మోడీ, సునీల్ భూత్, సునీల్ కుమార్ సంఘీ ముందుగా మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజా అర్చనలు నిర్వహించారు. అనంతరం రక్తదాన కార్యక్రమం ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా , మంత్రి వికాస్ కేశన్ హాజరై, రక్తవీరులైన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన సర్టిఫికెట్లు అందజేశారు. వారు తమ ప్రసంగంలో రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్తాపూర్ శాఖను ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రవాల్ సమాజ్ తెలంగాణ పూర్వ అధ్యక్షులు మనీష్ అగ్రవాల్, రాకేష్ జాలన్, ఆశిష్ దోచానియా, రాజేంద్ర జాలన్ తదితరులు హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 54 యూనీట్ల రక్తం సేకరించారు. రక్తదాతల్లో నారి శక్తి , అభిషేక్ అగ్రవాల్ ప్రయత్నాల వల్ల బెంగాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బంజారా హిల్స్ నుంచి ప్రత్యేక సహకారం లభించింది. బీబీ ఆర్ బ్లడ్ బ్యాంక్ అత్తాపూర్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రోత్సాహక పత్రం అందజేసింది. శిబిరం ముగింపులో మంత్రి అశోక్ జాలన్ రక్తదాతలు, శ్రమదాతలు, కార్యకర్తలు, సభ్యులు, ఆర్థిక సహకారదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని చాణక్యపురి కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో ఆదివారం రాత్రి క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మల్కా జిగిరి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ హజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా క్రిస్మస్, నూతన సంవత్సర శు భా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్య క్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీని యర్ నేతలు జీఎన్ వీ సతీష్ కుమార్, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, యూత్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, దాస్, ఎడ్విన్ జాన్సన్, రవి బాబు, జాన్, చార్లెస్ జాన్ సన్, జాన్ బాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

## అధికారులకు కార్పొరేటర్ శాంతి ఆదేశాలు



ఉప్పల్, జనవరి 18(సూర్య మేజర్ న్యూస్):నాచారం డివిజన్?లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్పొరేటర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంజూరైన పనులు, నిధుల వినియోగం, పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డీఈ ఉమామహేశ్వరి, ఏఈ సూరజ్?లు కార్పొరేటర్?ను శాలువాతో సత్కరించారు.మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ కలిసి శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కార్పొరేటర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకుని వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అలాగే డివిజన్ అభివృద్ధి కోసం మరో నాలుగున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇంకా అవసరమైన పనుల కోసం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బీఆరఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, సుగుణాకర్ రావు, రోహిత్, వాసు, శివ తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన జయంతి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గానసభలో వేమన జయంత జరిగింది. పాటిబండ్ల సత్యనారాయణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతివారిలో వేమన దైవత్వాన్ని చూశారని అన్నారు.నిజమైన జ్ఞానాన్ని వేమన ప్రజలకు అందించారని అన్నారు. సమాజం లో దుర్భర పరిస్టులను నాటి సమాజాన్ని ఆటవెలది పద్యాల్లోవేమన రాశారని అన్నారు.సామాన్యులకు సైతం అర్థమయ్యే జీవిత సత్యాలను తెలిపారని సీనియర్ జర్నలిస్ట్ జయ సూర్య పేర్కొన్నారు. బ్రౌన్ మహనీయుడు వేమన పద్యాలను విశ్వ వ్యాప్తం చేశారని అన్నారు.విశ్వధాభి రామ వినురవేమా- మకుటంతో రాసిన వేమన శతకం నేటికీ ఆచారనీయమన్నారు జయ సూర్య.ప్రజాకవి వేమన అని ఆయన పేర్కొన్నారు.త్యాగరాయ గానసభలో వేమన జయంతిని నిర్వహిం చారు.అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. గాయకుడు సుబ్రహ్మణ్యం రామకుమార్ పాల్గొన్నారు.

# వెంకట్రామ్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకట్రామ్ నగర్ లో సోమవారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించి వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు సీసీ రోడ్డు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్క రించాలని కార్పొరేటర్ ను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, మీ సమ స్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీని చ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఈశ్వర్, తులసి దాస్, గోపాలరావు, నర్సింగ రావు, భార్గవి, కిషోర్, యాదగిరి, ప్రసాద్, జ్యోతి, సోమయ్య, చందు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఉచిత డేటా ఇంజినీరింగ్ కోర్సు



హిమాయత్?నగర్? , మేజర్ న్యూస్ : యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించేందుకు, శ్రీ సత్య సాయి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పరిధిలో, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు, 3వ బ్యాచ్ ఉచిత డేటా ఇంజినీరింగ్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎం.ఎస్సీ, బీ.టెక్, ఎం.టెక్, ఎంసిఎ కోర్సులు పూర్తిచేసిన 2022-25 పాస్ అవుట్ గ్రాడ్యుయేట్లు ఈ 90 రోజుల ఇంటెన్సివ్ కోర్సుకు అర్హులు. హైదరాబాద్ లో ఆఫ్ లైన్ మోడ్?లో నిర్వహించ బడతాయని తెలిపారు. ఏ ప్ర?ంతం వారయినా ఈ అవకాశాన్ని వినియోగించుకోవ?చ్చని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం ఫోన్ : 9052372023 నెంబర్ లో సంప్రదించాలని అన్నారు. ఈ కోర్సులో బేసిక్ డ అడ్వాన్స్ పైథాన్, ఎస్ క్యూఎల్, పవర్ బీఐ, ఏఐ ఫండమెంటల్స్ తో పాటు సాఫ్ట్ స్కిల్స్, కెరీర్ కౌన్సెలింగ్ లో సమగ్ర శిక్షణ అందించ బడుతుందని తెలిపారు. కోర్సు పూర్తిచేసిన వారికి ప్లేస్?మెంట్ కూడా అందించ బడుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు డేటా ఇంజినీరింగ్ రంగంలో మంచి కెరీర్?ను ప్రారంభించగలరని పేర్కొన్నారు. క్లాసులు శ్రీ సత్య సాయి స్కిల్ సెంటర్, హైదరాబాద్ లో ఆఫ్ లైన్ మోడ్?లో నిర్వహించ బడతాయని తెలిపారు.

# 22న రవీంద్రభారతిలో మాదిగ డైరీ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 22న రవీంద్రభారతిలో సాయంత్రం 6 గంటలకు మాదిగ డైరీ - 2026 ను ఆవిష్కరిస్తున్నట్లు తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గద్ద యాదయ్య మాదిగ పేర్కొన్నారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ హెచ్ ఆర్ మోహన్, చిట్టిపాక ప్రభాకర్, దొమ్మాటి శివకుమార్ మాదిగ, బక్క నరసింహ, కే వై మురళి, బుర్ర రామ్ చంద్రరావు లతో కలిసి యాదయ్య మాదిగ మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా మాదిగ డైరీ ని ఆవిష్కరిస్తున్నట్టు తెలిపారు. దీనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా గడిచిన ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లుగా సూచించారు. తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం ఎనిమిదో ఆవిర్భావ సభ ను సైతం ఇదే రోజు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్కాజిగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

## రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా విధిస్తాం : సంచిత్ గంగ్వార్ ఐఏఎస్, జోనల్ కమిషనర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మిషన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్కాజిగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ పాల్గొని మల్కాజిగిరి లోని బిఓటి టాయిలెట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉన్నదని, మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు బహి రంగ మలమూ త్ర విసర్జన చేయరాదని, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు న, అందరూ మరుగుదొడ్లు ఉపయోగించా లని కోరారు.అదే విధంగా ప్రతి షాప్ యజ మాని చెత్త బుట్టలను ఉపయోగించాలని, తమ దుకాణంలోని చెత్తను రోడ్ల పైన, ఎల క్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద వేయవద్దన్నారు. మీ ఇంటిలోని చెత్తను జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ఇవ్వాలని, వారి సేవలను వినియోగించు కున్నందుకు వారికి ప్రతి నెలా రూపాయలు 100 లు ఇవ్వాలన్నారు. రోడ్ల పైన చెత్త వేసే దుకాణం యజమానులకు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని, పెద్ద మొత్తంలో జరిమానాలు విధించుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డిఈ మహేష్,ఏఈ మౌనిక (ఎస్ డబ్ల్యూఎం), శానిటరీ సూపర్ వైజర్ చింత శ్రీనివాస్, జవాన్ నర్సింగ్ రావు, ఎస్ఎఫ్ఏ లు ఎల్లయ్య, రాములు, గిరి, అలీ, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి పనులన్నీ త్వరలో పూర్తి

**కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నందనవనం స్మశాన వాటికలో అసంపూర్తిగా ఉన్న పనులన్నిటిని త్వరలో పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సోమవారం స్మశాన వాటికలో పర్యటించి అందులో అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించి నిధులు మంజూరైన పనులను త్వరలో కాంట్రాక్టర్ పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్ను ఆదేశించారు. గతంలో మంజూరైన నిధులు పూర్తి అయినందున మిగిలిపోయిన పనులకు గాను నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అట్టి పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడు మేడి యాదగిరి దయ్యాల వెంకటేష్ సతీష్ గౌడ్ నరసింహా జనార్ధన్ యాదయ్య రేణుక గౌడ్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి సర్కిల్ అభివృద్ధి పనులపై సమీక్ష

- పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి
- అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్తా: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి సర్కిల్‌లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కూకట్‌పల్లి జోన్ జోనల్ కార్యాలయంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో పాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, కూకట్‌పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో సమగ్రంగా చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం లేకుండా అధికారుల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సకాలంలో మంజూరు అయ్యేలా చూడాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

ఈ సమావేశంలో నూతనంగా ఏర్పడిన ఆల్విన్ సర్కిల్ మాదాపూర్ సర్కిల్ కార్యాలయాల కోసం నూతన భవనాల నిర్మాణానికి సంబంధించి స్థలాల పరిశీలన కూడా జరిగింది. భవనాల నిర్మాణానికి అవసరమైన విధివిధానాలు, స్థలాల కేటాయింపుపై చర్చించామని, ప్రజలకు అందుబాటులో ఉండేలా సర్కిల్ కార్యాలయాల భవనాలను త్వరితగతిన నిర్మించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని గాంధీ తెలిపారు.

అదేవిధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకించి పరికి చెరువు అలుగు నుండి ధరణి నగర్ వరకు సాగుతున్న నాల విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చెరువుల సుందరీకరణలో భాగంగా హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువు, అంబీర్ చెరువు, ఎల్లమ్మ చెరువు, పరికి చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని, చెరువుల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, పార్కుల అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాల కల్పనపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఈ చిన్నా రెడ్డి, ఈఈ గోవర్ధన్తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంజే కాలనీలో రూ 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలిలోని ఎంజే కాలనీలో 40 లక్షల రూపాయల అంచ నా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పను లను సోమవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు నెలల క్రితం జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్ ప్రకటించిన విధంగా రూ 2 కోట్ల కార్పొరేటర్ స్పెషల్ బడ్జె ట్ లో ఎంజే కాలనీలోని ప్రధాన రహదారి నిర్మాణ పనులను తాను ప్రతిపాదించానని చెప్పారు. నిధులు కూడా మంజూరు కావ డంతో వెంటనే సీసీ రోడ్డు పనులను తాను ప్రారంభించినట్లు కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజే కాలనీ, గాయత్రి నగర్ కాలనీవాసులు శాంత రావు, దేవేందర్, మాల్యేశ్వర్, వీకరం, పాషా, వాణినటరాజ్, సత్యవతి, అనంత లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బందుకు మాకు ఎటువంటి సంబంధం లేదు

- ప్రభుత్వంపై కక్షపూరితంగానే బందుకు పిలుపు
- రంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలో నేడు గుర్తింపు లేని కొన్ని అసోసియేషన్లు తలపెట్టిన ఆటోల బందుకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తా లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆటో బంద్ కు బి ఆర్ఎస్ పార్టీ మరియు ప్రైవేటు ఫైనాన్స్ వారి అండతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిహెచ్ఎంసి ఎన్నికల్లో లాభ పడాలని చేస్తున్నారని అందులో ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ పాల్గొనడం లేదని వారు పేర్కొన్నారు. ప్రైవేటు ఫైనాన్సర్ల వారి యొక్క వ్యాపారం అభివృద్ధి నిరోధకంగా మారిందని అందుకు ఆటోల బందుకు సహకరిస్తున్నారని తెలిపారు. బందు వెనుక ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి యొక్క ప్రశాంతతను కాపాడాలని ఐఎన్ టి యు సి తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ చారి, రమేష్ నాయక్ ,సురేందర్, ఏలందు శ్రీను, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బెంచ్ ప్రెస్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన వెయిట్ లిఫ్టర్‌కు సన్మానం

**ఫతే నగర్‌కు గర్వకారణం: కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈ నెల 13న హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో నిర్వహించిన 34వ జాతీయ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్లో ఫతే నగర్ డివిజన్‌కు చెందిన సీపీ మిత్రా (మాస్టర్2 విభాగం, 66 కిలోల కేటగిరి) బ్రాంజ్ మెడల్ సాధించి నగరానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని, ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తమ కార్యాలయంలో సీపీ మిత్రా ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ జిమ్‌లో శిక్షణ పొందుతూ యువకులతో పాటు సీనియర్ క్రీడాకారులు కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ఫతే నగర్‌కు గర్వకారణమని పేర్కొన్నారు.క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి విజయాలు ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎప్పుడూ ముందుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన లోహ్రీ సగన వేడుకలు




హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : పంజాబీ సేవా సమితి 27వ 'లోహ్రీ సగన' వేడుకలు ఘనంగా జరిగాయి. అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు, పంజాబీ సమాజం సభ్యులతో ఉత్సాహభరితంగా ఘనంగా ముగిశాయి. సికింద్రాబాద్ లోని తివోలీ గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. సాంప్రదాయ భోగి మంటలను ముఖ్యఅతిథితో పాటు పంజాబీ సేవా సమితి ప్యాట్రన్స్ రవి ఓహ్రీ, శ్రీ డి.ఎన్.గౌరీ, ప్రేమ్ కపూర్, శ్రీ రమేష్ పాసి, పంజాబీ సేవా సమితి అధ్యక్షుడు దీపక్ కుమార్ జైరత్, పూర్వ అధ్యక్షులు పాల్ శర్మ, యోగేష్ సర్వాల్, పర్దీప్ లూంబా, సునీల్ పూరి, ఉమేష్ థక్రాల్, ఉపాధ్యక్షులు జగ్మోహన్ సచ్దేవా, నవీన్ పాసి, అనూప్ ఫాకే, రోమి అరోరా, కోశాధికారి యోగేష్ సర్వాల్, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ గనోత్రా, జాయింట్ సెక్రటరీ అమిత్ ఖర్బందా, అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముఖేష్ అరోరా తదితరులు ప్రారంభించార. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పంజాబీ సేవా సమితి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మన సంస్కృతి, వారసత్వాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబీ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు గుల్షన్ పస్రిజా, రమేష్ తనేజా, నితిన్ టాండన్, విశాల్ భాటియా, జైపాల్ ఖురానా, మహిళా విభాగం సభ్యులు ప్రీతా అరోరా, నందా మల్హోత్రా, రష్మి ఖన్నా, మెహ్రా, షైలీ కపూర్, రచిత్ పూరి, సమితిలోని ప్రముఖులు పాల్గొన్నారు. సాయంత్రం పంజాబీ కమ్యూనిటీ యువత ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు ఉత్సాహభరితమైన సంగీత ప్రదర్శనలు, పంజాబీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వారు ప్రదర్శించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ వడ్డించిన పంజాబీ రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమం పంజాబీ సమాజంలో సాంస్కృతిక గర్వాన్ని బలోపేతం చేస్తూ, బంధాలను బలోపేతం చేస్తూ విజయవంతంగా ముగిసింది.

# జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

## తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో త్వరలో జరిగే మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ముదిరాజ్ సామాజికవర్గానికి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. సోమవారం హైదర్ గూడలోని మహాసభరాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ తో పాటు జనరల్ స్థానాల్లో సమర్థవంతమైన నాయకత్వం ఉన్న చోట పోటీచేసేందుకు ముదిరాజ్ లు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. ముది రాజ్ లకు అవకాశం కల్పించిన పార్టీకి అండగా ఉంటూ సంఘాలకు ఆతీతంగా అభ్యర్థి ఏపార్టీ వారైనా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్ రాజకీయాలకు ఇది పునాదిగా నిలుస్తోందని, వివిధ స్థాయిలో ఉన్న నేతలు గుర్తించాలని కోరారు. ముది రాజ్ లు తక్కువగా ఉన్న ప్రాంతాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, ఎక్కువగా ఉన్న ప్రాంతాలల్లో ఇతర కులాల మద్దతు కూడగట్టుకుని ముదిరాజ్ అభ్యర్థులకు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మ గౌరవంతో రాజ్యాన్ని పాలించే దిశగా ముదిరాజ్ లు సిద్ధం కావాలన్నారు. ముదిరాజ్ లకు రాజకీయంగా అవకాశం కల్పించకుండా కేవలం ఓటు బ్యాంక్ గా ఉపయోగించుకునే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సలేంద్ర శివయ్య, బోళ్ల కరుణాకర్, మద్దేల సంతోష్, యువజన విభాగం అధ్యక్షుడు బొమ్మరగోని రాజు, కార్యదర్శి జింకల హరిప్రసాద్ పాల్గొన్నారు.

# నూతన డైరీ ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా యూనిట్ 2026 నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్?ను గ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. , ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారమ్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్ , ఎం. సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యాడ్, గ్రేవ్ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాల కొరకు వినియోగించండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ డంపింగ్ యాడ్, గ్రేవ్ స్థలాన్ని కాపాడి అవసరాల కొరకు వినియోగించాలని సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో డిస్టిక్ రెవెన్యూ అధికారి హరిప్రియకి ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సర్వేనెంబర్ 304, 305 కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి గత 20 సంవత్సరాలుగా ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ కోట్లాది రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్, వైకుంతధామంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 2020లో నిజాంపేట్ కార్పొరేషన్ ఆవిర్భవించిన తర్వాత నిజాంపేట్ కార్పొరేషన్ దాదాపు కోటి రూపాయల పైచిలుకు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందని, గత టిఆరచవతీతీచస్ ప్రభుత్వం 2023లో మాజీ మంత్రి కేటీఆర్ అండతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల సహకారంతో సర్వే నెంబర్ 57, శంసీగూడకు చెందిన దేశ్ పాండే భూమి అంటూ, సుప్రీంకోర్టులో కేసు గెలిచామని ఆగ మేఘాల మీద టిఆరచవతీతీచస్ ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు దేశ్ పాండేకి అలాగే ఎక్సెల్ ల ప్రాపర్టీ కంపెనీకి రిజిస్ట్రేషన్, పాస్బుక్ మెడిటేషన్ చేయడం జరిగిందన్నారు. గతంలోనే తాము పోరాటం చేయడం జరిగిందని, ప్రస్తుత ఎమ్మెల్యే డంపింగ్ యాడ్ ను కాపాడి అభివృద్ధి చేస్తామని మాటలు చెప్పి ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు. ఇప్పుడు కూడా హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన సరైన సర్వే చేయకపోవడం వల్ల 42 ఎకరాల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 304, 305 సంబంధించింది అయినా గత ప్రభుత్వంలో శాంసిగూడ నెంబర్ 57 చూపించడంపై తప్పు సరిదిద్దడానికి తక్షణమే ఏడి, ఆర్జెడి సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రగతి నగర్ చెందిన ఐదు ఎకరాల డంపింగ్, గ్రేవి యార్డ్ ని మళ్లీ నిజాంపేట సర్కిల్ కి అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా గత ప్రభుత్వంలో జరిగిన తప్పుని కాంగ్రెస్ ప్రభుత్వమైన సరిదిద్దాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ ఫొటో జర్నలిస్టు మరణం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సీనియర్ ఫొటో జర్నలిస్టు ఎం.విద్యాసాగర్ (63) హఠాన్మరణం చెందారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అప్పటికే విద్యాసాగర్ మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. విద్యా సాగర్ కు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. విద్యాసాగర్ నమస్తే తెలంగాణ పత్రికలో సీనియర్ ఫొటోజర్నలిస్టుగా పనిచేసి రిటైర్ అయ్యారు. గతంలో ఉషోదయం, ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఎపి టైమ్స్, హిందీ మిలాప్, వార్త పత్రికల్లో పని చేశారు. విద్యాసాగర్ మరణవార్త తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం అధ్యక్షులు ఎ.గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. విద్యాసాగర్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం నాయకులు కె.అనిల్ కుమార్, నక్కా శ్రీనివాసులు, రజినీ కాంత్, శ్రీనివాస్, బిహెచ్ సలీం, జాన్, సుధీర్ తదితరులు సంతాపాన్ని, ఆయన కుటుం సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మౌలిక వసతులకు శ్రీకారం



ముషీరాబాద్,మేజర్ న్యూస్: ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని పఠాన్?బస్తీ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి కీలకంగా హెచ్?ఎంసీడబ్ల్యూ ఓ ఎస్?బీ డ్రైనేజ్ పైప్?లైన్ పనులకు శంకుస్థాపన జరిగింది. ఏక్ మినార్ మసీదు సమీపంలో ఉన్న ఆమిర్ గరీబ్ కిరాణా స్టోర్ నుంచి బంధన్ ఫంక్షన్ హాల్ వరకు రూ.22 లక్షల 75 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజ్ పైప్?లైన్ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బీఆర్?ఎస్ యువ నాయకులు ముఠా జయసింహ, హరిబాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డ్రైనేజ్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ పనులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి, మీడియా ఇంచార్జ ముచ్చ కుర్తి ప్రభాకర్ శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, ఇమ్రాన్ ఖాన్, జావేద్ ఖాన్, మహబూబ్ ఖాన్, ఫిరోజ్ ఖాన్, మహమ్మద్ సర్వర్, బల్ల ప్రశాంత్, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, ఏం. రాకేష్ కుమార్, బల్లా శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ యాదవ్, వల్లల శ్రీనివాస్ యాదవ్, వంగల నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు ఆర్ కల్పన యాదవ్, పెండెం శ్రీనివాస్ యాదవ్, పట్నం నాగభూషణం గౌడ్, మోహిన్, జి ఎన్ చారి, రామకృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు నవీన్ గౌడ్, వాసు, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్?ఎస్?తో పాటు కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా కార్యక్రమంలో హాజరై అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# గానామృతం!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చంద్ర తేజాలయ మ్యూజిక్ అకాడమీ సృష్టి ఆర్ట్ సమర్పణలో ఘంటసాల గానామృతం కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. బి.శ్రీనివాస్ విజయ లక్ష్మి అఖిల తో చంద్ర తేజా పాటలను ఆలాపించారు. బిడియ మేలా ఓ చెలి. .నిన్న లేని అందమేదో నిదురలేచే నెందుకో..పాటలను గాయనీ గాయకులు మధురంగా ఆలాపించారు

# హక్కుల సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

## మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మాదిగ మాదిగ ఉప కులాల కవులు రచయితలు గాయకులు డప్పు కళాకారులు చిందు బుడిగే బైండ్ల కళాకారుల హక్కులను సాధించుకునేందుకు సమిష్టిగా ముందుకు సాగాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు సూచించారు. జాంబవ హక్కుల సాధన సమితి, జాంబవంతుడి విశిష్టత, మాదిగ మాదిగ ఉప కులాలకు చెందిన ప్రజల విశిష్టత వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై రూపొందించిన సంఘం కరపత్రాన్ని మోతుపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్పష్టంగా తెలుసుకొని రానున్న రోజులలో వాటి పరిష్కారం కోసం దృఢంగా పోరాటం చేయాలని సూచించారు. సంఘాన్ని స్థాపించిన బైరపాక స్వామి జాంబవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారుడు, యువ కవి, రచయిత బైరపాక స్వామి, పల్లె శ్రీను జాంబవ్ , సంఘీ నవీన్ జాంబవ్, బైరపాక యాదయ్య జాంబవ్, బైరపాక రాములు జాంబవ్ కొల్లూరు శ్రీకాంత్ జాంబవ్ ఏలూరి ప్రవీణ్ జాంబవ్, రమేష్ సంచు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన నిధులు ఖర్చు పెట్టడం లేదు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముస్లింలకు బడ్జెట్లో కేటాయించిన నిధులు ఖర్చు పెట్టడం లేదని, ఎన్నికల హామీ మేరకు ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, ముస్లిం ఫ్రంట్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్రంట్ చైర్మన్ ఏం సనావుల్లా ఖాన్ తో కలిసి ముఖ్య అతిథి దళిత సేన చైర్మన్ జేబి రాజు మాట్లాడారు. ముస్లింలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఎస్సీలు కంటే ముస్లింలలోనే ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. ఈ విషయాన్ని సచార్ కమిటీ నివేదిక స్పష్టం చేసినట్లు గుర్తు చేశారు. ముస్లింలను ఆర్థికంగా, విద్యాపరంగా ప్రగతి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని నొక్కి చెప్పారు. వీరి ప్రగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు చట్టపరమైన సబ్ ప్లాన్ ను అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఐక్యమై తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని వెల్లడించారు. రెండు సంవత్సరములు గడిచిన వీరి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నింపాదిగా వ్యవహరించడం తగదని అన్నారు. సంబంధిత శాఖ మంత్రి, మంత్రులు, ముఖ్యమంత్రి వీరి అభివృద్ధి పట్ల పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎండి ఎజాజ్ ,ఫాతిమా సలీం, ఎస్ ఎస్ తన్వీర్, ఎం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# జాగో భాగ్యనగర్ - ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ

## సభను విజయవంతం చేయాలి : పోరెడ్డి బుచ్చిరెడ్డి

మియాపూర్,మేజర్ న్యూస్ : గణేష్ సేన ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్, ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఈ సమావేశం దీప్తి శ్రీనగర్ -- ధర్మపురి క్షేత్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాఘవ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆనంద్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు బాలాపూర్?లో జరిగే ధర్మ రక్షణ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సభకు సంబంధించిన



కరపత్రాలు ఉత్సవ సమితి సభ్యుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి మాజీ కన్వీనర్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,మూల అనిల్ గౌడ్, మాణిక్ రావు, మహేష్ యాదవ్, డివిజన్ కన్వీనర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# స్వర నివాళి!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్- ఏఎనచవతీతీచర్ వర్ధంతులను పురస్కరించుకుని కళారవిందం సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో తెలుగు సినీ ధ్రువ తారలకు స్వర నివాళి కార్యక్రమం పాటల విభావరి జరిగింది. రాం కుమార్ అనురాధ ప్రణీత భార్గవి టి. లలితారావు పాటలను పాడారు. త్యాగరాయ గానసభలో ఈ కార్యక్రమం జరిగింది. ఆరేసుకోబోయి పారేసుకున్నాను హరీ హరీ. ... హిమగిరి సొగసులు...తదితర పాటలను గాయనీ గాయకులు ఆలాపించారు. రాంకుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సీనియర్ జర్నలిస్ట్,కవి మోటూరి నారాయణరావుకు కర్ణాటక, తెలుగు రైటర్స్ ఫెడరేషన్ లిటరరీ అవార్డు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు,, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును కర్ణాటక కు చెందిన సంక్రాంతి లిటరరీ అవార్డు వరించింది. కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులోని ఇండో ఏషియన్ అకాడమీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి లిటరరీ అవార్డ్స్ 2026 కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా దక్షిణాది భాషా పండితులు,కవులు,రచయితలు హాజరైన మల్టీ లింగ్వల్ పోయిట్ మీట్ కు కవి మోటూరి నారాయణరావు హాజరయ్యారు.. ఖు=ఖీ అధ్యక్షుడు మాల్యాద్రి నిర్వాహణా సారధ్యంలో బహుభాషా కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, అస్సాం, కర్ణాటక,కేరళ వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవుల సమక్షంలో. మోటూరి నారాయణరావు లిటరరీ అవార్డు 2026 ను అందుకున్నారు. ఈ సందర్భంగా కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును మాట్లాడుతూ.. అజంతా భాషగా అలరారే అందమైన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాతృభాష అస్థిత్వాన్ని కోల్పోతే తెలుగు ఉనికి ప్రశ్నార్ధకమవుతుంద ని వాపోయారు. పరభాషా వ్యామోహంలో పడి అమ్మ భాషను విడనాడటం మంచిది కాదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. తెలుగు భాషాభిమానులను ఒక వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యా అభ్యున్నతికి కృషి చేస్తున్న కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ సేవలను కొనియాడారు. సంక్రాంతి లిటరరీ అవార్డు అందించిన కార్యనిర్వాహక బృందానికి తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# కోకాపేట్‌లో యాదవ భవన్‌ను త్వరలోనే ప్రారంభించాలి

## 5 వేల కోట్ల రూపాయలతో యాదవ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి

## యాదవ జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

మాజీ ఎంపి అజన్‌కుమార్ యాదవ్‌ను కలిసిన యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ అజయ్‌కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో 5 వేల కోట్లతో యాదవ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్‌ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం వారు అంజన్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థితిగతులపై పలు విషయాలను వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ కోకాపేట్‌లో ఏర్పాటు చేస్తున్న యాదవ భవనాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఎసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ సందర్శనలు దైవచింతనను పెంపొందిస్తాయి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆలయ సందర్శనలు దైవచింతనను పెంపొందిస్తాయని, మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని, నిత్య జీవితంలోని ఒత్తిడి, భయాలు, అనిశ్చితి నుంచి ఉపశమనం పొందడానికి ఆధ్యాత్మికత సహాయపడుతుం దని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్ లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆరచవతీ తీచస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దైవభక్తితో ముక్తి లభిస్తుందని, మానసిక ప్రశాం తతతో పాటు సుఖశాంతులు కలుగుతాయని అ న్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై మరింత ఫోకస్ పెంచాలి

● క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై అదనపు, జోనల్ కమిషనర్ లు విస్తృత తనిఖీలు చేపట్టాలి ● వెబ్ ఎక్స్ దృశ్య మాధ్యమ సమీక్షలో అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్లకు కమిషనర్ ఆదేశం




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపరచడానికి అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు.సోమవారం గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, ఇంజనీరింగ్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్వెబ్ ఎక్స్ దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు.గత నెల 29 వ తేదీన ప్రారంభించిన డ్రైవ్ ఈ నెల 31 న ముగియనుందన్నారు. ఇప్పటి వరకూ జరిగిన జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ను సమీక్షిస్తూ రానున్న రోజుల్లో మరింత ప్రభావవంతంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టేలా క్షేత్ర తనిఖీలు అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్ లు చేపట్టాలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పరిశుభ్రత ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రనగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దాలన్నారు. ముమ్మరంగా మెగా ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ --నేటి వరకూ 5641 మెట్రిక్ టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు జిహెచ్ఎంసి ప్రత్యేక మెగా సానిటేషన్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకూ జీహెచ్ఎంసీ పరిధి 300 వార్డులలోనీ మొత్తం 3613 ఏరియాలు,పాయింట్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లు, పార్క్ లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టగా, ఇప్పటి వరకు అదనంగా 4243 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 1398 నిర్మాణ వ్యర్థాలు మొత్తం 5641 మెట్రిక్ టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు చేపట్టారు. జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను పర్యవేక్షించారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి : డీసీ శశిరేఖ




చందానగర్,మేజర్ న్యూస్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీ డి.శశిరేఖ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ గిరి,ఏసిపి రాణి,డీఈ (రాజౌవీ) వంశిధర్,ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ ఎస్ శ్రీనివాస్,ఇంజనీరింగ్ విభాగం ప్రశాంత్,ఎంటమాలజీ విభాగం ఆర్ .చిన్న,వెటర్నరీ విభాగం టి.సంజయ్ రెడ్డి, యూబిడి విభాగం సమీరా, యుసిడి విభాగం ఏ. విజయలక్ష్మి,ఎలక్ట్రికల్ విభాగం శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను డీసీ డి.శశిరేఖ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 15 పిర్యాదులు నమోదు కాగా, వాటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి 01,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించినవి 01,రెవెన్యూ విభాగానికి సంబంధించినవి 01 గా ఉన్నాయి.

# అమ్మ అనుగ్రహం ఉంటే వానికి లేనిదేమిలేదు : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మ అనుగ్రహం ఉంటే వానికి లేనిదేమిలేదని, భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం ముత్యాలమ్మ తల్లి అని, ఆ తల్లి ఆశీస్సులు ఉంటే అన్ని ఉన్నట్టేనని బిఆరఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 132 - జీడిమెట్ల డివిజన్ హెచ్ఎఎల్ రాఘవేంద్ర కాలనీలోని ముత్యాలమ్మ దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆరఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిచిన భక్తుల కొంగు బంగారం నిలిచే ముత్యాలమ్మ తల్లి కృపాకటాక్షాలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలని, అమ్మవారి దయతో ప్రజలంద సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం చైర్మన్ టి.రాజేశ్వర్, ఆర్థిక కార్యదర్శి బాలరాజు, కాలనీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, కోశాధికారి రాజు, గౌరవ అధ్యక్షులు ఐ.ప్రభాకర్ రెడ్డి, మల్లేశం, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాములు, ప్రవీణ్, జీవన్, బిఆరఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, ఆటో బలరాం, కుంట వేణు, విజయ హరీష్, జయం చారి, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, మధుకృష్ణ, అప్పల శేఖర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్యాలను భవిష్యత్ తరాలకు అందించాలి

ఘనంగా రవీంద్రభారతిలో జాతీయ నృత్యోత్సవాలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : తెలుగు శాస్త్రీయ నృత్యాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జాతీయ సీనియర్ నాయకులు మురళీధర్ రావు అన్నారు . శివానంద నృత్యమాల ఆధ్వర్యంలో ఉద్భవ పేరిట జాతీయ నృత్యోత్సవాలు రవీంద్ర భారతిలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీధర్ రావు పాల్గొని పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. ఆనంద శంకర్ జయంత్,తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ అధ్యక్షురాలు దీపికా రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ నృత్యోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొంపెల్లి సుధీర్ నృత్య రంగంలో 42 ఏళ్ళ ప్రస్థానంలో శాస్త్రీయ నృత్య కళాకారునిగా, గురువుగా అనేకమంది కళాకారులను తీర్చిదిద్దారని కొనియాడారు. సుధీర్ వద్ద శిక్షణ పొందిన 150 మంది శిష్యులు సుప్రసిద్ధ నృత్య కళాకారులుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# నా జీవితం కంటోన్మెంట్ ప్రజల అభ్యున్నతికే అంకితం - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

● కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర మున్సిపల్ కార్పోరేషన్ లో వీలైనం చేసేది నా లక్ష్యం ● రిలే నిరహార దీక్ష గోడ పత్రిక ( పోస్టర్) ఆవిష్కరణ




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నో ఏళ్ల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరోధకులుగా మారిన కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,కంటోన్మెంట్ బోర్డును రాష్ట ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రేపటి నుంచి కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద చేపట్టనున్న రిలే నిరహార దీక్ష గోడ పత్రిక ( పోస్టర్) ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోమవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగివచ్చి కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసేంతవరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే ఢిల్లీ స్థాయిలో కూడా పోరాటం చేస్తామని, కంటోన్మెంట్ ప్రజల కష్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గుర్తించి కంటోన్మెంట్ బోర్డును విలీనం చేసేంతవరకు నా ఈ పోరాటం ఉంటుందని, నా జీవితం కంటోన్మెంట్ ప్రజల అభ్యున్నతికే అంకితమని అన్నారు .

# ఎన్ఎఫ్సిఆర్ ఓబీ వెడల్పు పెంపుపై చర్యలు తీసుకోవాలి

## ఎంపీ ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే బండారి వినతి



ఉప్పల్, జనవరి 18 (సూర్య మేజర్ న్యూస్):ఎన్?ఎఫ్?సి రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపు అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మల్కాజ్?గిరి ఎంపీ ఈటల రాజేందర్?ను శామీర్?పేటలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సుమారు 45 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెన అప్పటి అవసరాలకు మాత్రమే సరిపోయిందని తెలిపారు. ప్రస్తుతం జనాభా పెరుగుదల, కాలనీల విస్తరణతో వంతెనపై వాహన రద్దీ విపరీతంగా పెరిగిందన్నారు. హబ్సిగూడా, బోడుప్పల్ నుంచి ఈసీఐఎల్?కు వెళ్లే ప్రధాన మార్గంగా ఉండటంతో రోజూ వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వంతెన వెడల్పు తక్కువగా ఉండటంతో ట్రాఫిక్ జామ్?లు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థులు, కార్మికుల జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోందని పేర్కొన్నారు. ఎస్?ఆర్?డీపీ కింద నిధులు విడుదలైనందున తక్షణమే అనుమతి ఇచ్చి వెడల్పు పెంపు పనులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, దూళిమెట్ల దయాకర్ రెడ్డి, కోదండం ధర్మారెడ్డి, ఎండి ఉస్మాన్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# హైదర్‌నగర్ చెరువుపై నిర్లక్ష్యం అధికారులకు ఫిర్యాదు

- ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు: సింధం శ్రీకాంత్ యాదవ్

- తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్‌నగర్ చెరువు తీవ్ర నిర్లక్ష్యానికి గురై చెత్త, మలినాలు, కలుపు మొక్కలతో నిండిపోయి దోమల పెంపక కేంద్రంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సింధం శ్రీకాంత్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల బెడద రోజురోజుకీ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్‌తో పాటు ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లకు హైదర్‌నగర్ చెరువు దుస్థితిపై ఫిర్యాదు అందజేశామని శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా హైదర్‌నగర్, రామ్ నరేష్ నగర్, బృందావన్ కాలనీ, పరాంత్ నగర్, నందమూరి నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల భయంతో ప్రజలు జీవించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం 5 గంటల తరువాత బయటకు రావడం కూడా కష్టంగా మారిందని, ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని తెలిపారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ జీహెచ్ఎంసీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం బాధాకరమని విమర్శించారు.

ఈ సందర్భంగా జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఉద్దేశించి హైదర్‌నగర్ చెరువును తక్షణమే శుభ్రం చేయాలని, చెత్త కలుపు మొక్కలను తొలగించి యాంటీ లార్వా చర్యలు, ఫాగింగ్ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఇకనైనా అధికారులు బాధ్యతగా స్పందించకపోతే, ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే పై అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలకు కూడా వెళ్తామని స్పష్టం చేశారు.ఈ ప్రాంతంలో ఎలాంటి వ్యాధులు ప్రబలినా, దానికి సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్క శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, షేక్ షరీఫ్, సాదా రమేష్, సాద దానయ్య, సాద రాజు, యాదుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో కార్పొరేటర్ వైఫల్యాలపై నిరసన

-దిష్టిబొమ్మ దహనంతో ఆగ్రహం వ్యక్తం

-"ఎలా ఉందో ఫతేనగర్ అలానే ఉంది ఫతేనగర్" నినాదం



ఫతేనగర్ మేజర్ న్యూస్: ఫతేనగర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకుడు కంచి మహేందర్ నాయకత్వంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ వైఫల్యాలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. "ఎలా ఉందో ఫతేనగర్ అలానే ఉంది ఫతేనగర్" అనే నినాదంతో చేపట్టిన ఈ నిరసనలో, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కొరతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడం, ప్రజా సమస్యలపై కార్పొరేటర్ స్పందించకపోవడం వల్ల ఫతేనగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిరసనకారులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు కంచి మహేందర్ మాట్లాడుతూ, ఫతేనగర్ అభివృద్ధి విషయంలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పాలనకు వ్యతిరేకంగా తాము ప్రశ్నించే గొంతుకగా నిలుస్తామని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బాలేష్, శివ, ప్రమోద్, సురేష్, ఉష, రేవప, అరవింద్, రవి, రమేష్, గుప్తా, నాగేష్, దుర్గాప్రసాద్, వినీత్, దినేష్, రాకేష్, రఘు, శ్రీనివాస్, దశరథ్ తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తున్న డ్రోన్లు

## ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభోత్సవంలో సీ-డాక్ హైదరాబాద్ నిపుణుడు ప్రణయ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధిలో డ్రోన్ల ప్రాముఖ్యత పెరుగుతోందని, రక్షణ రంగంతో పాటు వ్యవసాయం, బట్వాడా (డెలివరీ), ఆరోగ్య సంరక్షణ, సర్వేలలో కూడా అవి కీలక భూమిక పోషిస్తున్నాయని సీ-డాక్ హైదరాబాదు ప్రాజెక్టు లీడర్ ఎం. ప్రణయ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'అటానమస్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ ? డ్రోన్ టెక్నాలజీస్'పై నిర్వహిస్తున్న ఐదు రోజుల (19 నుంచి 23వ తేదీ వరకు) బూట్ క్యాంపు ప్రారంభోత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. మానవ రహిత ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ (యూఏఎస్) డ్రోన్, అనుబంధ సాంకేతికతలలో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో

మెయిటిస్ స్వాయాన్ కార్యక్రమంలో భాగంగా ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా,అభివృద్ధి చెందుతున్న యూఏవీ సాంకేతికత లపై దృష్టి సారించిన సీ-డాక్ హైదరాబాదు, ఒక విస్తృతమైన ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమాన్ని గీతంలో ఏర్పాటు చేసిందన్నారు..ఈ ఐదు రోజుల కార్యక్రమ లక్ష్యాలు, డ్రోన్ల వర్గీకరణ, అందులోని భాగాలు, చేయదగిన, చేయకూడని పనులు, వాడే విధానాలు, వినియోగించే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డ్రోన్ టెక్నాలజీ యొక్క ఔచిత్యాన్ని విద్యార్థులకు ప్రణయ్ వివరించారు. స్వాయాన్ జాతీయ డ్రోన్ కార్యక్రమం, దాని కీలక ప్రయోజనాలు, కార్యకలాపాలు, అభ్యాస విధానం, శిక్షణ కార్యక్రమ వివరాలు, ఆశిస్తున్న ఫలితాలను ప్రణయ్ వివరించారు. ఆయనకు సీ-డాక్ ప్రాజెక్టు ఇంజనీరు టీ.ఏ.అశ్విన్, ప్రాజెక్టు అసోసియేట్ సి.మనీజలకు సహకరించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో డ్రోన్ సాంకేతికత, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనలు, డ్రోన్ డైనమిక్స్, సెన్సార్లు, విడిభాగాలు, నియంత్రణ, ఆచరణాత్మక వినియోగం, భద్రత, ప్రతిఘటనలు, డ్రోన్ అసెంబ్లింగ్, ఫ్లయింగ్, డ్రోన్ సిమ్యులేషన్ సాధనాల యొక్క ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తారు. ఈ శిక్షణ ముగిసే సమయానికి, విద్యార్థులు డ్రోన్లపై ప్రధాన భావనాత్మక అవగాహన, ఆచరణాత్మక సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమలో వినియోగం, నియంత్రణలపై లోతైన అవగాహన, ఇతరులతో పరిచయాలు, మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు తోడ్పడడంతో పాటు ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు దారితీసేలా ప్రేరేపిస్తున్నారు.తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి వక్తలను స్వాగతించగా, నిర్వాహకురాలు డాక్టర్ డి. అనిత వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. సహ-నిర్వాహకుడు డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ ఈ క్యాంపును సమన్వయం చేస్తున్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు

-భాష్యం హై స్కూల్‌లో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

-వ్యాసరచన పోటీలు, విజేతలకు బహుమతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కూకట్ పల్లి పరిధిలోని వివేకానంద నగర్‌లో ఉన్న భాష్యం హై స్కూల్ లో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ సిఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలను నివారించే మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు దాటే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత వంటి అంశాలను ట్రాఫిక్ అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని, భవిష్యత్తులో ట్రాఫిక్ నియమాలు పాటించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఇది దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం అదే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించగా, పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై ఆసక్తిని పెంచడంతో పాటు, ట్రాఫిక్ నియమాలను అనుసరించాల్సిన అవసరంపై స్పష్టమైన అవగాహన కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ ఎస్ఐలు సత్యనారాయణ, ఫిలిప్ డోరాడో , స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి , సుమారు 150 మంది విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్ధే లక్ష్యంగా

▶▶ దత్తాత్రయ కాలనీలో ప్రజా సమస్యలపై పాదయాత్ర

▶▶ పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేస్తాం: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో ఉన్న దత్తాత్రయ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రలో భాగంగా కాలనీలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి కాలనీ వాసులు తమ వినతిపత్రాలను కార్పొరేటర్‌కు అందజేశారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించామని వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దత్తాత్రయ కాలనీలో దాదాపు 90 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని కాలనీ వాసులే చెప్పడం సంతోషకరమని పేర్కొన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని, దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ, పెండింగ్‌లో ఉన్న అసంపూర్తి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ గారి దృష్టికి, అలాగే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, కాలనీ వాసుల సమిష్టి కృషితో దత్తాత్రయ కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలిపారు.పాదయాత్రలో భాగంగా ఒక గల్లీలో మంజీరా తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి, సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఎస్ఆర్‌పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్



రవికుమార్, సూపర్వైజర్ శివ నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎండీ మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలి-జిల్లా అదనపు కలెక్టర్ జి.జితేందర్‌రెడ్డి

## జిల్లాలో 442 పరీక్ష కేంద్రాల ఏర్పాటు..... ఫిబ్రవరి,25వ తేదినుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం....







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటర్మీడియేట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో మౌళిక వసతులు సమకూర్చి,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందిగా పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జి.జితేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

నియమించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి,పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఫిబ్రవరి నెల 25వ తేదినుంచి మార్చి నెల 18వ తేదివరకు జరుగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ముందస్తు సమన్వయ సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు థియరీ,ఏథిక్స్,ఎన్విరాన్‌మెంట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి 30 నిమిషాల ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి,2వ తేదినుంచి 21వ తేదివరకు రెండు సెషన్లల ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు,మధ్యాహ్నం 2.00 గంటలనుంచి, సాయంత్రం 5.00 గంటలవరకు ప్రార్టీకల్స్ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇంటర్మీడియేట్ పరీక్షలకుగాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 81,898 మంది విద్యార్థులు, అలాగే ద్వితీయ సంవత్సరంలో 93,373 మంది విద్యార్థులు మొత్తం కల్పి 1,75,271 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ పరీక్షలకుగాను 217 పరీక్ష కేంద్రాలు, ప్రార్టీకల్స్ పరీక్షలకు 225 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ప్రశ్నా పత్రాల తరలింపులో పోలీసులు అత్యంత బాధ్యత,భద్రత తీసుకోవాలని ఆయన సూచించారు. పరీక్షల సమయంలో నిరంతరం విద్యుత్,త్రాగునీరు,మెడికల్ శిబిరాలు,సానిటేషన పనులు ఏప్పటికప్పుడు చేపట్టాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రాల రూట్స్‌లో ఆర్టీసి అధికారులు ప్రత్యేకంగా బస్సులు నడిచేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ పరీక్ష కేంద్రాలవద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలుతోపాటు పరీక్ష కేంద్రాలవద్ద జిరాక్స్ షాపులన్ని మూసి ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఒడ్డెన్న,డిఏస్పీ యాకుబ్‌రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ ఆనంద్‌కుమార్, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, విద్యుత్,విద్యాశాఖ,మెడికల్,ఆర్టీసి,పోస్టల్,పోలీస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలతో రెండు కుటుంబాలు ఛిన్నాభిన్నం: 'అరైవ్ అలైవ్'

## కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ రితీరాజ్




కూకట్ పల్లి, మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బాలానగర్ పోలీసులు వినూత్న అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హెచ్?ఏఎల్ కమ్యూనిటీ హాల్?లో బాలానగర్ ఇన్?స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమంలో వాహనదారులకు డీసీపీ రితీరాజ్ హెల్మెట్లు పంపిణీ చేశారు. కన్నీరు పెట్టించిన బాధితుల గాథలు ఈ కార్యక్రమం కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేయడం అందరినీ ఆలోచింపజేసింది. ప్రమాద బాధితురాలు వందన మాట్లాడుతూ.. తన సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదం తమ కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేసిందో వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక చిన్న అజాగ్రత్త రెండు కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలానగర్ డీసీపీ రితీరాజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల రహిత సమాజ స్థాపనే 'అరైవ్ అలైవ్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటా సుమారు 3,000 ప్రమాదాలు జరుగుతుండగా, దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలు తీస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే మా తపన. ఈ 'అరైవ్ అలైవ్' సందేశం ప్రతి ఇంటికీ చేరాలి." రితీరాజ్, డీసీపీ, బాలానగర్.పాల్గొన్న ప్రముఖులుఈ సదస్సులో కూకట్?పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్?పల్లి ఎంవీఐ శ్రీను బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ హరినాథ్, బాలానగర్ ఆర్?ఐ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైదేహినగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో అభా కార్డ్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం

## పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహిస్తున్న అభా కార్డ్ (ఆయుస్మాన్ భారత్ హెల్త్ అకౌంట్స్ ) ఎన్రోల్‌మెంట్ కార్యక్రమం లో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభా కార్డ్ ప్రయోజనాలు ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా బధ్రపరచడం, సులభంగా యాక్సెస్ చేయడం, ఆరోగ్య సంరక్షణ ప్రధాతలతో పంచుకోవడం, భౌతిక పత్రాలు లేకుండా మెరుగైన ఆరోగ్య సేవలను పొందడం, భీమా పథకాలతో అనుసంధానం చేయడం వంటివన్నారు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలను సులభతరం చేస్తుందన్నారు. సమయాన్ని ఆదా చేస్తుంది, వేగవంతమైన చికిత్సకు సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కోటేష్, హిమవంత్‌రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలు, ప్రపంచ విస్తరణ లక్ష్యంగా

## ఎస్క్రోఎన్ ఎక్స్‌టిగా మారిన ఎస్క్రోటెక్ ఇండియా

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో ఏకైక స్వచ్ఛమైన సాఫ్ట్?వేర్ ఎస్క్రో సేవల సంస్థగా గుర్తింపు పొందిన ఎస్క్రోటెక్ ఇండియా, అధికారికంగా ఎస్క్రోఎన్?ఎక్స్?టిగా పేరు మారినట్లు ప్రకటించింది. కృత్రిమ మేధస్సు ఆధారిత ఆధునిక వ్యవస్థలు, మెరుగైన సాంకేతిక సామర్థ్యాలు మరియు ప్రపంచవ్యాప్త విస్తరణపై తన దృష్టిని మరింత బలోపేతం చేయడమే ఈ పేరు మార్పు ప్రధాన ఉద్దేశమని సంస్థ తెలిపింది. ఈ మార్పు జనవరి 1, 2026 నుండి అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. 2005లో స్థాపితమైన ఈ సంస్థ ఇప్పటివరకు భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగ సంస్థలు మరియు ప్రముఖ సాఫ్ట్?వేర్ సంస్థలతో సహా 500కు పైగా ఖాతాదారులకు సేవలందించింది. పేరు మార్పులో భాగంగా ఎస్క్రోఎన్?ఎక్స్?టి కృత్రిమ మేధస్సు ఆధారిత తదుపరి తరం సాఫ్ట్?వేర్ ఎస్క్రో పరిష్కారాలను అభివృద్ధి చేస్తోంది. ఇందులో స్వయంచాలక ధృవీకరణ, స్మార్ట్ ఒప్పందాల సమన్వయం వంటి ఆధునిక సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టనుంది. అంతేకాక మధ్యప్రాచ్య దేశాల మార్కెట్లకు మద్దతు అందించేందుకు దుబాయ్?లో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది.సాఫ్ట్?వేర్ ఎస్క్రో అనేది సాఫ్ట్?వేర్ అభివృద్ధి సంస్థ, వినియోగదారు మరియు స్వతంత్ర ఎస్క్రో సేవల సంస్థ మధ్య జరిగే భద్రత కలిగిన త్రైపాక్షిక ఒప్పందం. ఈ విధానంలో సాఫ్ట్?వేర్ మూలకోడ్ మరియు సంబంధిత పత్రాలు సురక్షితంగా భద్రపరచబడతాయి. విక్రేత దివాలా తీయడం, ఒప్పంద ఉల్లంఘన లేదా మద్దతు నిలిచిపోవడం వంటి ముందే నిర్ణయించిన పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే అవి విడుదల చేయబడతాయి. దీని ద్వారా వినియోగదారుల వ్యాపార కొనసాగింపు భద్రంగా ఉండటంతో పాటు, అభివృద్ధిదారుల మేధోసంపత్తికి కూడా రక్షణ లభిస్తుంది.దేశంలో సాంకేతిక ప్రమాదాల నిర్వహణకు పెద్దగా ప్రాధాన్యం లేని రోజుల్లోనే సాఫ్ట్?వేర్ ఎస్క్రో సేవలను వ్యవస్థీకృతంగా ప్రవేశపెట్టడంలో ఎస్క్రోఎన్?ఎక్స్?టి కీలక పాత్ర పోషించింది. గత ఇరవై సంవత్సరాలుగా ఈ సంస్థ నాణ్యత ప్రమాణాల ధృవీకరణ పొందిన సాఫ్ట్?వేర్ ఎస్క్రో, సాంకేతిక ఎస్క్రో, మేధోసంపత్తి భద్రపరిచే సేవలు, ధృవీకరణ మరియు పరీక్షా సేవలు, భద్రత కలిగిన నిల్వ పరిష్కారాలను అందిస్తోంది. "దేశంలో సాఫ్ట్?వేర్ ఎస్క్రో రంగంలో ముందడుగు వేసిన సంస్థగా, కీలక అనువర్తనాలకు సంబంధించిన మూలకోడ్ భద్రత, నియంత్రణ అనుసరణ వంటి ప్రమాదాలను తగ్గించడంలో మేము కీలక పాత్ర పోషించాం. ఎస్క్రోఎన్?ఎక్స్?టిగా మారడం మా భవిష్యత్ దృష్టికి ప్రతీక," అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ మహదేవన్ తెలిపారు

# రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్,మేజర్?న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు.ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్ల సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైళ్లు సజావుగా నడపడానికి ట్రాక్ నిర్వహణ పనులు జరిగే ప్రదేశాలు/ప్రాంతాలలో భద్రతను నిర్ధారించడం, రైలు కార్యకలాపాలలో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండటం, భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా వారు పాటించడంపై సమీక్షించారు.జనరల్ మేనేజర్ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతపై జరిగిన చర్చ సందర్భంగా, సాధారణ ప్రజలు రైల్వే ట్రాక్?లను దాటవద్దని విజ్ఞప్తి చేశారు. జనరల్ మేనేజర్ జోన్ వ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా చర్యలపై ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. భద్రతను మెరుగుపరచడానికి రైళ్లలోని విద్యుత్ పరికరాల భద్రతపై జోన్ వ్యాప్తంగా నిర్వహించిన భద్రతా తనిఖీలను కూడా ఆయన సమీక్షించారు. అధికారులు అగ్నిమాపక భద్రతకు సంబందించి , ఎఫ్.ఎస్.డి.ఎస్ (ఫైర్ అండ్ స్మోక్ డిటెక్షన్ సిస్టమ్) పనితీరుపై జోన్?లో చేపట్టిన ప్రత్యేక భద్రతా డ్రైవ్?ల గురించి జనరల్ మేనేజర్?కు వివరించారు. ఈ డ్రైవ్?లను ముందుముందు కొనసాగించాలని ఆయన డి.ఆర్.ఏంలను ఆదేశించారు. రైళ్ల లోపల, స్టేషన్ ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలకు సంబంధించిన ముందస్తు జాగ్రత్త బోర్డులను ప్రముఖంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రయాణీకులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రయాణీకులకు అప్రమత్తతపై అవగాహన కల్పించాలని సూచించారు. అగ్నిమాపక యంత్రాలు, పొగ గుర్తింపు పరికరాలు వంటి అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను అవసరాల మేర కొనుగోలు చేయడంలో చురుకైన ప్రణాళికలు రూపొందించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలను గమనించినట్లయితే వాటిని క్షణమే పరిష్కరిస్తూ అసాధారణ సంఘటనలు జరుగకుండా నివారించడానికి సకాలంలో దోహదపడాలని జనరల్ మేనేజర్ అధికారులు/సిబ్బందిని ఆదేశించారు.

# కార్మికుల వ్యతిరేక జి రాంజి జి చట్టాన్ని రద్దు చేయాలి

● మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావాలి ● కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు తగ్గకుండా చట్టాన్ని సవరించాలి ● సిఐటియు నిరసన కార్యక్రమంలో చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డి




వనస్థలిపురం,మేజర్న్యూస్:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తీసుకువచ్చి కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డిలు మాట్లాడుతూ కార్మిక వర్గం ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని రద్దు చేసి పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన లేబర్ కోడ్ను తీసుకురావ డం హేయమైన చర్య అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు పేరుతో రైతాంగానికి వ్యవసాయం సాగని పద్దతిలో నెట్టడానికి కావాల్సిన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతాంగానికి ఇస్తున్న ఒక్క విద్యుత్ సబ్సిడి ఎత్తివేయడానికి ఈ చట్టాన్ని తేవడాన్ని సిఐటియు ఖండిస్తుందన్నారు. గత 15 సంవత్సరాల నుండి కనీస వేతనాల సవరణ చట్టాన్ని సవరించకుండా కార్మికుల తోటి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, కనీస వేతనం 26 వేల రూపాయలకు తగ్గకుండా చట్టాన్ని సవరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటి సభ్యులు సిహెచ్. కృష్ణయ్య, రామస్వామి, సిహెచ్. వెంకన్న, కదారి రాములు, కాశయ్య, దండు రాధా, భారతమ్మ, రాధమ్మ, కృష్ణమూర్తి, కాళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర) శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం కమిటీ వారు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్ది బాలరాజు, ఆచార్యులు,



గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతాఫలమండి ఉమా అపార్ట్మెంట్ పార్కింగ్లో అనుమతులు లేని నిర్మాణం, రోడ్డుపైన కార్ల పార్కింగ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి దత్తాత్రేయ ఆలయం పక్కనే ఆనుకొని ఉన్న రామాలయం వీధి ఇంటి నెం.12-10-167-168. సుమారు 40 సంవత్సరాల క్రింద రెసిడెన్స్ అనుమతులు తీసుకొని బిల్డర్ ఉమా అపార్ట్మెంట్ నిర్మించారు. కింద పార్కింగ్కు అనుమతించిన స్థలాన్ని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా సగానికి పైగా అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ను నిర్మించారు. నిర్మాణదారులు మాత్రం రోడ్డు బయటనే పార్కింగ్ చేస్తూ స్థానికులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని, 15 రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులకు పక్కనే ఉన్న దత్తాత్రేయ అనే స్థానికుడు పార్కింగ్లో నిర్మించిన నిర్మాణం పై ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన అధికారులు తగు చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి పావని తెలిపారు.

# అరుదైన సర్వ భాషా కవి సమ్మేళనం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : రిపబ్లిక్ డే సంధర్భంగా ఆకశవాణి ఆధ్వర్యంలో సర్వ భాషా కవి సమ్మేళనం సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త గేయ రచయిత సుద్ధాల అశోక్ తేజ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ భాషలలో ఉత్తమమైన సమకాలిన కవిత్వాలు 22 ఎంపిక చేసి, ఆయా భాషల కవులు ఒకే వేదిక పై తమ కవితలను అలపించే అరుదైన కార్యక్రమమే సర్వ భాష కవి సమ్మేళనం అని పేర్కొన్నారు. 1956లో ప్రవేశపెట్టిన సర్వ భాషా కవి సమ్మేళనం ద్వారా జాతీయ సమైఖ్యత, భాషా సామరస్యాన్ని సృజనాత్మకతని ఒకే వేదిక పై అందించే ప్రయత్నం ఆకశవాణి చేస్తున్నదన్నారు. ఆచార్య వెలుదండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. ఆకాశవాణి విలక్షణమైన కార్యక్రమాలను శ్రీకరం చుట్టారని తెలిపారు. ఆకశవాణి హైదరాబాద్ సహాయ సంచాలకులు, కార్యక్రమ విభాగాదిపతి సుంకసారి రమేష్ ఆకశవాణి సర్వ భాష కవి సమ్మేళనం నేపధ్యాన్ని వివరించారు.ఆకశవాణి హైదరాబాద్ కేంద్ర ఉప మహా సంచాలకులు, తెలంగాణ క్లస్టర్ హెడ్ భానోత్ హరిసింగ్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి తన కవిత "మెర్సీ వాల్" తో ఆంగ్ల అక్షర క్రమంలో భారతీయ భాషల కవితలని అనువాద కావులం దరు కవితా పఠనం చేశారు . కార్యక్రమంలో కవులు తమ బాషల్లో స్వయంగా కవితలు చదివిన అనంతరం 22 కవితల హిందీ అనువాద కవిత్వం అనువాదకులు చదివారు. **సమ్మేళనంలో పాల్గొన్న కవులు :** రాయారావు సూర్య ప్రకాష్ రావు, మామిడి హరికృష్ణ, దర్భశయనం శ్రీనివసాచార్య, జే. చెన్నయ్య, ఐనంపూడి శ్రీలక్ష్మి, యార్లగడ్డ రాఘవేంద్ర రావు, మందలపర్తి కిశోర్, డా. సమ్మెట నాగ మల్లేశ్వర రావు, తాడేపల్లి పతంజలి, పట్టపర్తి నాగ పద్మిని, దేశపతి శ్రీనివాస్, ఏనుగు నరసింహ రెడ్డి, సుధామ, పసునూరి రవీందర్, నస్రీన్ ఖాన్, మెర్సి మార్గరెట్, అన్వర్, సలిమా, చైతన్య పింగళి, దేశ్ రాజు, నెలుట్ల రమాదేవి, తిరునగరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నాయి.




## నుమాయిష్లో టీజీపీసీబీ స్టాల్




సనత్ నగర్,మేజర్ న్యూస్:నాంపల్లిలో జరుగుతున్న నుమాయిష్ – 2026 లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) తరపున స్టాల్ ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు.ఈ మేరకు సంస్థ సీనియర్ సామాజిక శాస్త్రవేత్త డబ్ల్యూజి ప్రసన్న కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఆలిండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ (నుమాయిష్)లో స్టాల్ ఏర్పాటు చేశామన్నారు.అందులో మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు, పరిశ్రమల వల్ల కలిగే జల కాలుష్యం, శబ్ద కాలుష్యం, ఈ–వ్యర్థాల (ఈ–వేస్ట్) నిర్వహణ, కాలుష్యం వలన పర్యవరణానికి కలిగే హాని పై సమాచారం అందిస్తున్నాం అన్నారు.వివిధ రకాల పోస్టర్లు ప్రదర్శనల ద్వారా కాలుష్యానికి కారణాలు, దుష్పరిణామాలు,నియంత్రణ చర్యలపై సందర్శకులకు అవగాహన కల్పించామన్నారు.ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, 15 సంవత్సరాలకు మించిన పాత వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలన్నారు.దీనివల్ల గాలి కాలుష్యం, ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ కూడా గణనీయంగా తగ్గుతుందన్నారు.ఇటువంటి వివిధ అంశాలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.ప్రదర్శనలో అరబిందో ఫ్యాక్టరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీశ్ మాట్లాడుతూ ప్రజలు ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించాలన్నారు.కార్ పూలింగ్, సైక్లింగ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చని వివరించారు.ఢిల్లీ స్థాయిలో వాయు కాలుష్యం మన నగరాలకు చేరక ముందే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## శ్రీ కామాక్షి సమేత ఏకాంబేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు

**మాఘమాసం సందర్భంగా శివదీక్ష స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి రోడ్ నెంబర్--3లో ఉన్న ప్రసిద్ధ శ్రీ కామాక్షి సమేత ఏకాంబేశ్వర స్వామి ఆలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం మొదటి రోజు సందర్భంగా శివదీక్ష స్వాముల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమం బిఆరఎస్ పార్టీ నాయకుడు పులి మురళి సహాయ సహకారాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శివదీక్ష భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి భక్తుల ఆశీస్సులు అందుకున్నారుఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, మాఘమాసంలో శివదీక్ష స్వాముల కోసం నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమం భక్తుల సహకారంతో నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బిఆరఎస్ యువ నాయకులు పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్, వట్టి ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, నాగి రెడ్డి,పెద్ద సంఖ్యలో శివదీక్ష స్వాములు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుడిపూడి సుబ్బారావు సేవలు చిరస్మరణీయం

● ఒకవైపు భక్తీ మరోవైపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ● అతిపెద్ద కాలనీలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అద్భుతం ● ఆంజనేయస్వామి, శివలింగం, సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల ప్రతిష్ట ● రోడ్డు నెంబర్ 2లో ఆలయానికి ఎందరో భక్తులు ● ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి ● ప్రముఖ రాజకీయ నేతల ప్రకటన









కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కీ?శే? కుడిపూడి సుబ్బారావు భక్తి, సేవ, నిబద్ధతతో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని పలువురు నేతలు కొనియాడారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రోడ్డు నెంబర్ 2 శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు అండ్ ట్రస్టీ కీ?శే? కుడిపూడి సుబ్బారావు దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కుడిబిడి సుబ్బారావు భక్తి మార్గంలో కొనసాగుతూ సేవారంగంలో సైతం సేవలందించారని కొనియాడారు. కుడిపూడి సుబ్బారావు జీవితం సమాజ సేవకు అంకితమైందని, ముఖ్యంగా ఆలయ నిర్వహణలో నిజాయితీతో, భక్తిశ్రద్ధలతో పని చేసి అందరి మన్ననలను పొందారని తెలిపారు. సుబ్బారావు ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా ఆలయ భక్తులు, స్థానిక ప్రజలకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో కుడి పూడి సుబ్బారావు కుమార్తె శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ బాబురావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ, కాంగ్రెస్ నాయకులు కొప్పిశెట్టి డినేష్ కుమార్, గంటా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పన్నాల హరీష్ రెడ్డి, బిజెపి నాయకులు కొంగరి శ్రీనివాస్, బిఆరచవతీతీచస్ నాయకులు రెడ్డి సతీష్ అరోరా, సాయి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే నాణ్యమైన విద్యనందించాలి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : తరగతి గదిలలోనే నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సమృద్ధి రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించినట్లు సమగ్ర శిక్ష సంయుక్త డైరెక్టర్ రాజీవ్ పెగూడ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 51 మంది ఉపాధ్యాయులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల్లో సృజనాత్మకత, వినూత్న బోధనా నైపుణ్యాలతో పాటు డిజిటల్ సామర్థ్యాలను పెంపొందించి నాణ్యమైన విద్యను బలోపేతం చేయాలన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొహమ్మద్ షఫీ (జెడ్పీహెచచవతీతీచస్ చెగుంట, నాగర్?కర్నూల్ జిల్లా), ఏ. కల్యాణ చక్రవర్తి (జెడ్పీహెచచవతీతీచస్ క్షీరసాగర్, సిద్ధిపేట జిల్లా), సిహెచ్. వెంకటేశ్వర్లు (జెడ్పీహెచచవతీతీచస్ ఎర్రగొల్లపహాడ్, జనగామ జిల్లా) రాష్ట్ర స్థాయి విజేతలుగా గెలుపొందిన వారికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా. ఎం. అర్జున్, రాష్ట్ర సమృద్ధి నోడల్ అధికారి జావీద్ అహ్మద్ సమన్వయం చేశారు. కార్యక్రమంలో జ్యూరీ సభ్యులు డా. శ్రీనివాస్, డా. ప్రశాంత్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా బలం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అభివృద్ధే మా బలమని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన డివిజన్?లోని షిరిడి నగర్ కాలనీలో కాలనీవాసులతో కలిసి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిరంతరం కృషి చేసిన హయత్?నగర్ ముద్దుబిడ్డ, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీలోని ఒక వీధిలో సీసీ రోడ్డు ఎక్స్?టెన్షన్ అవసరాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసుల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని, దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని, అవసరమైన ప్రతి పనికి నిధులు మంజూరు చేయించి తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కానీ సంక్షేమ సంఘం సభ్యులు కుమ్మరి నరసింహులు, పారంద నర్సింగ్ రావు, ఈశ్వర్ గౌడ్, మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఉత్తర్వు ద్వారా కేటాయించిన విలువైన స్థలాన్ని కాపాడాల్సిన శేరిలింగంపల్లి తహసీల్దార్ ఎందుకు మౌనంగా ఉన్నారు -జనం కోసం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రంగారెడ్డి కలెక్టర్ జీవో జారీ చేసి, బిసి హాస్టల్, కమ్యూనిటీ హాల్, పోస్ట్ ఆఫీస్ కు కేటాయించిన స్థలాన్ని అక్రమ మార్గాన లక్షలాది రూపాయలకు దొంగ పేపర్లు సృష్టించి బాజాప్తా రిజిస్ట్రేషన్ చేస్తే జనం కోసం రంగారెడ్డి కలెక్టర్, శేరిలింగంపల్లి తహసీల్దార్ లకు 2025 సంవత్సరంలో ఫిర్యాదు చేసింది. కాగా ౨ సంవత్సర కాలం గడిచినా పై అధికారులు ముఖ్యంగా శేరిలింగంపల్లి తహసీల్దార్ ఎందుకు రక్షించలేకపోయారని 'జనం కోసం' ప్రశ్నిస్తుంది అన్నారు. కోట్ల రూపాయల విలువైన ఈ స్థలం ఆధారాలను సమర్పించినా ఎందుకు తహసీల్దార్ మీనమేషాలు లెక్కబెడుతున్నారని, కారణం తెలియజేయాల్సిన బాధ్యత తహసీల్దార్ పై ఉందని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తహసీల్దార్ ను హెచ్చరించారు. ప్రజల ఆస్తులు కాపాడి ప్రజల మన్ననలు పొందాలని, ప్రజల డబ్బుతో జీతాలు తీసుకొని తమ విధులను నిర్వహించకుండా మౌనంగా ఉంటే భవిష్యత్తులో పశ్చాత్తాప పడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. 'జనం కోసం' ఫిర్యాదును ఆర్డీవో కార్యాలయంలో ఎల్. పాండు గౌడ్, అశోక్, మైను, ఎం.డి.అలీ భాయ్, హరినాథ్ గుప్త గోపి నగర్ వాసులు అందించారు.



## అన్ని కాలనీలలో కనీస సదుపాయాలు కల్పిస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్ని కాలనీ లలో కనీస సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన, గౌతంనగర్ డివిజన్ పరిధిలోని రామాంజ నేయ నగర్ లో రూ 29 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొ న్నారు

## ఎస్ఆర్‌నగర్ కొత్త సీఐగా డి. శ్రీనివాస్ రెడ్డి




అమీర్ పేట,మేజర్ న్యూస్:నగరంలోని ఎస్ఆర్‌నగర్ నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా 2004 బ్యాచ్?కు చెందిన ఇన్ స్పెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు .పోలీస్ శాఖలో జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా గత మూడు నెలలుగా సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని సెంట్రల్ కంప్లైంట్ సెల్ లో ఇన్ స్పెక్టర్?గా పనిచేస్తున్న ఆయన్ను ఎసచవతీతీచర్ నగర్?కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ క్రమంలో ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన టి. శ్రీనాథ్ రెడ్డి స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.గతంలో శ్రీనివాస్ రెడ్డి దోమల్?గూడ ఇన్ స్పెక్టర్?గా రెండున్నర ఏళ్ల పాటు సుదీర్ఘంగా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరాల నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు.

## అమావాస్య అన్న ప్రసాద వితరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: అమావాస్య సందర్భంగా ఐవిఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట మోహన్ నగర్ రోడ్డు వద్ద, మారుతీ నగర్ మహంకాళి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రామంతాపూర్ లో తన తల్లిదండ్రులు కీర్తిశేషులు అనంతలక్ష్మి విశ్వనాథం జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోపనైనా ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఉప్పల సాయికిరణ్, ఉప్పల సాయి తేజ, ఉప్పల్ కన్సిస్టెంట్ ఎమ్మెల్యే పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు పాండు గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

## జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్‌ను కోరిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకుల తో తరలి వెళ్లి మల్కాజిగిరి జోనల్ కమిషన ర్ సంచిత్ గాంగ్వార్ ను మర్యాద పూర్వకం గా కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మల్కా జిగిరి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో బాక్స్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని, చెరువుల పరిరక్షణ, ఆధునీకరణ, చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగింపు, దోమలు వ్యాప్తి చెంద కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా, విష్ణుపురి ఎక్స్ టెన్షన్ కాలనీ లో బాక్స్ డ్రైన్ నిర్మాణం, బండచెరువు, మీర్జాల గూడ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం కోసం స్టార్మ్ డ్రైన్ నిర్మా ణం, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ లోని సత్తి రెడ్డి కాలనీ నుంచి లక్ష్మీనగర్‌కు వెళ్లే బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయాలని, అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్ళ పరిధిలో స్మశాన వాటిక ల అభివృద్ధి, వెంకటాపురం డివిజన్‌లోని శివానగర్ డ్యామేజ్ రోడ్డు పనులను పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాల్స్‌ను పూర్తి చేయాలని కోరారు.మచ్చ బొల్లారం డివిజన్‌లోని అల్వా ల్ హై టెన్షన్ డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభిం చాలని, 7 కాలనీలకు సంబంధించిన ట్రంక్ మెయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే, మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలను నిరంతరం సమీ క్షించేందుకు, నెలకు ఒకసారి జోనల్ కమిష నర్ తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాముయాదవ్, మాజీ కార్పొరే టర్లు ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, ఉస్మాన్, తుపాకుల జనార్దన్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వయస్సుకు మించిన మహా మేధావి చిన్నారి షేక్ షాజ్వా



కొంపల్లి మేజర్ న్యూస్ :తన ఎత్తుగడలతో పావులను కూడా పరుగెత్తిస్తోంది, ప్రత్యర్థులకు ఓటమి భయాన్ని చూపుతోంది, చివరకు గేమ్ చేంజర్ గా నిలుస్తోంది చిన్నారి షేక్ షాజ్వా (6), కానీ చెస్ పావులతో ఆడుకోవడంలో వయస్సుకు మించిన మహా మేధావి. 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగించే షేక్ సాజిత్, షేక్ ఘోరీల కుమార్తె షేక్ షాజ్వా సికింద్రాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో యూకేజీ చదువుతోంది. చిన్నప్పటి నుంచి చెస్ ఆటపై ఉన్న ఆసక్తితో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తన ప్రతిభను చూపుతూ సుమారు 80 మెడల్స్ గెలిచి అందరినీ ఔరా అనిపించింది. ఇటీవల అస్సాంలో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ (అండర్ –7) ఛాంపియన్ షిప్ 2025లో పాల్గొని గెలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్ గాను, జాతీయ స్థాయిలో 9వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు సోమవారం కలువగా లిటిల్ ఛాంపియన్ షేక్ షాజ్వా ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చిన్నారి షేక్ షాజ్వా ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. చెస్ క్రీడా పోటీల్లో షేక్ షాజ్వా మరింత ఉత్తమ ఫలితాలను సాధించాలని, చిన్నారి షేక్ షాజ్వా ఉజ్వల భవిష్యత్తుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

# చిలకలగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సికింద్రాబాద్ జోన్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ జోన్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి సోమవారం చిలకలగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి ప్రత్యేకంగా డివిజన్‌లోని అన్ని పెట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్స్ వాహనాలను స్వయంగా పరిశీలించారు. ఏ.డి. డ్రిల్ కిట్‌లోని వస్తువులను,ట్యాబ్‌లను,పాపిలాన పరికరాలను,వాహనాల పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రేవ్ క్రైమ్ సి.డి.ఫైళ్లు,రౌడీషీటర్ల రికార్డులను పర్యవేక్షించారు. అనంతరం డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఏవరూకూడా అవినీతి కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలతో మర్యదపూర్వకంగా మెలుగుతూ,వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమె సూచించారు. డయల్ 100 కాల్స్ లేదా ఇతర ఫిర్యాదులపై వెంటనే స్పందించి,కేసు తీవ్రతనుబట్టి వెంటనే ఎఫ్.ఐ.ఆర్.ను నమోదు చేయాలని ఆమె ఆదేశించారు. రౌడీషీటర్లు, ఎం.ఓ. నేరస్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, బైండోవర్ అయిన తర్వాత కూడా నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పోస్కో కేసులు,సైబర్ కేసులు,ఆస్తి నేరాల విషయంలో ధర్యాప్తును పారదర్శకంగా జరగాలని, నేరస్తులకు శిక్ష పడేలా,పక్కాగా ఛార్జీషీట్‌ను దాఖలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ డివిజన్ ఏ.సి.పి. కె. శశాంక్‌రెడ్డి,ఎస్.హెచ్.ఓ. బి. అనుదీప్,డి.ఐ. ఎల్. మధుబాబు,ఎస్.ఐ.లు,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎల్ బీ నగర్ పీఎస్ పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ నెల 8 న ఎల్ బీ నగర్ ఎక్స్ రోడ్ లో బస్సులో వెళ్తున్న ఓ మహిళ వద్ద ఉన్న బ్యాగ్ లో 6 తులాల బంగారం చోరీ చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులను టార్గెట్ గా చోరీలకు పాల్పడుతున్న ఏపీకి చెందిన తుమ్మశెట్టి వాణి, గోగుల దానమ్మ, తుమ్మశెట్టి రాజు, తుమ్మశెట్టి నాగమణిని అరెస్ట్ చేసి విచారించగా, నేరాన్ని ఒప్పుకున్నారు. వారి నుంచి 6 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. కాగా, పోలీసుల విచారణలో వనస్థలిపురం పీఎస్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్ వద్ద కూడా మరో మహిళ నుంచి 10 గ్రాముల బంగారు గొలుసు చోరీ చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని చెప్పారు. అరెస్ట్ చెందిన వారిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ వద్ద అరైవ్ అలైవ్ ప్రోగ్రాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ వద్ద సోమవారం పోలీసులు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ డిసిపి, ఎల్బీనగర్ ఏసీపీలు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

## నకిలీ 500 నోట్ల మార్పిడి కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన గుడిమల్కాపూర్ పోలీసుల




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ రూ.500 నోట్లను మార్పిడి చేయడంలో నెలకున్న గొడవలో ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కొంతమేరకు నకిలీ ఐదు వందల నోట్ల బండ ల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఇన్‌స్పెక్టర్ బి. రాజు తెలిపారు. శనివారం గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్.ఐ.సిహెచ్. సురేష్,పోలీస్ సిబ్బందితోకల్సి ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన బాబులాల్ జట్‌కుక్‌నా (23),ధర్మ్‌వీర్ (22),కెన్యా దేశానికి చెందిన టోలిచౌకిలోని పారామౌంట్ కాలనీలో నివసిస్తున్న ఆవ్యీ హెర్స్ సలాద్ (30)లుకల్సి నకిలీ రూ.500 నోట్లను రాజస్తాన్‌నుంచి నగరానికి తీసుకువచ్చారు. ఇట్టి డబ్బు పంపకాల్లో ముగ్గురిమధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో, ఈ సమాచారం తమ పోలీసులకు లభించడంతో, తమ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికివెళ్ళి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా, నకిలీ రూ.500 నోట్లను మార్పిడి చేసేందుకు ప్రయత్నిస్తున్నందునట్లు ఒప్పుకోవడంతో,వారివద్దనున్న 500 నోట్లను స్వాధీనం చేసుకుని,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసును కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# సత్ఫలితాలను ఇస్తున్న "సీ -మిత్ర"

## -పది రోజుల్లోనే 1000 మంది బాధితులకు ఫోన్ కాల్స్

**ఇప్పటివరకు 100 ఎఫ్.ఐ.ఆర్.ల నమోదు-సీ-మిత్ర పనితీరుపై హర్షంను వ్యక్తంచేస్తున్న బాధితులు**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే గొప్ప ఆలోచనతో ఇటీవలే హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఎంతో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన "సీ-మిత్ర" కు బాధితులనుంచి ఎంతో ఆదరణను చూరగొనడమేగాక, మంచి సత్ఫలితాలను ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానంను అమలుచేసిన, కేవలం 10 రోజుల్లోనే వందల మందికి భరోసా ఇచ్చింది. ఈ స్వల్ప వ్యవధిలో సీ-మిత్ర బృందం ఏకంగా 1000 మంది బాధితులకు స్వయంగా ఫోన్‌చేసి, వారి సమస్యలను అడిగితెలుసుకుంది. రోజుకు సగటున 100 మంది బాధితులు ఫోన్‌కాల్స్ చేస్తున్నారు. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్టులను సిద్ధంచేసి,పంపించారు. అనంతరం వారినుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే, ఏక్కడా జాప్యం లేకుండా 100కి పైగా ఎఫ్.ఐ.ఆర్.లను నమోదు చేస్తున్నారు.గంటల తరబడి పోలీస్ స్టేషన్లలో వేచి ఉండే పని లేకుండా, నిమిషాల్లోనే వర్చువల్ పోలీసులు స్పందించడం,ఎఫ్.ఐ.ఆర్. కాపీలను నేరుగా మొబైల్‌కు వస్తుండడంతో బాధితులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

### ఇంటినుంచే ఫిర్యాదు.... ఫోన్‌కు ఎఫ్.ఐ.ఆర్. కాపీ అందజేత....

సైబర్ నేర బాధితులు 1930 నెంబర్‌కు లేదా జాతీయ పోర్టల్‌కు ఫిర్యాదు చేస్తే సరిపోతుందని, ఆ వెంటనే "సీ-మిత్ర" బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్‌చేసి వివరాలు ఆరా తీసి,ఏ.ఐ. సాంకేతికతతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్టునుసిద్ధంచేసి, వాట్సాప్ లేదా మెయిల్‌కు పంపిస్తున్నారు. బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకుని,సంతకంచేసి,బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైమ్ స్టేషన్‌కు కొరియర్ లేదా పోస్ట్‌ద్వారా పంపవల్సి వస్తోంది. ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫ్.ఐ.ఆర్.ను నమోదుచేసి, ఆ వివరాలను బాధితుల మొబైల్‌కు మెసెజ్ రూపంలో పంపిస్తున్నారు. సీ-మిత్ర సేవలను వేగవంతంచేసి,బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైమ్ విభాగంను ఏర్పాటుచేసింది. ప్రతి రోజు రెండు షిఫ్ట్‌ల్లో ఉదయం 8.00 గంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకు, ఈ "వర్చువల్ హెల్ప్ డెస్క్" బాధితులకు అందుబాటులో ఉంటుందన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలుగకుండా సత్వరమే న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో వినూత్న "సీ-మిత్ర" కార్యక్రమంను జనవరి,9వ తేదిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ లాంఛనంగా ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసిందే.

**ఓ పోలీస్ కానిస్టేబుల్‌గా కాకుండా.... ఒక సోదరిలాః బాధితులకు సేవలు అందిస్తున్న మహిళా కానిస్టేబుల్ దీక్షిత**

సాధారణంగా మోసపోయామన్న బాధలోనున్నవారు పోలీస్ స్టేషన్‌కు రావాలంటేనే భయపడతారు. కాని మేమే స్వయంగా ఫోన్‌చేసి,.... భయపడకండి.... మీకు న్యాయం చేయడానికి మేమున్నాం అంటూ బాధితులకు తగిన భరోసా,గుండె ధైర్యాన్ని నింపుతున్నారు. మహిళా కానిస్టేబుల్ దీక్షితనుంచి బాధితులకు తగిన సమాధానం రావడంతో ఒక్కసారిగా వారిలో చెప్పలేని ఆనందం నెలకుంటుంది. ఒకప్పుడు సామాన్యులు పోలీస్ స్టేషన్‌కు రావాలంటే ఆలోచించే సంస్కృతికి, ఒక్కసారిగా "సీ-మిత్ర" పోలీసుల-బాధితులమధ్య ఓ బలమైన వారధిగా నిలిచింది. దీక్షిత అనే మహిళా కానిస్టేబుల్ ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తూ,బాధితులనుంచి వారి సమస్యను విని,ఇంటినుంచే ఫిర్యాదును స్వీకరిస్తుంటారు. అందుకు బాధితులు ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### భవిష్యత్‌లో "సీ -మిత్ర"ను బంద్ చేయాలన్నదే తమ లక్ష్యం

-మహిళా కానిస్టేబుల్ -పృధ్వీక....

నూతన టెక్నాలజీని, మానవతా ధృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ "డిజిటల్ విప్లవం"లో ప్రజలకు మరింత వేగంగా సేవలందిస్తున్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని మహిళా కానిస్టేబుల్ పృధ్వీక పేర్కొంటున్నారు. గతంలో సైబర్ మోసం జరిగితే..... ఫిర్యాదు ఏలా రాయాలి... ఏ సెక్షన్లు వర్తిస్తాయి అని తెలియక బాధితులు సతమతమయ్యేవారు. కాని "సీ -మిత్ర"రాకతో బాధితులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పోయిందన్నారు. బాధితులనుంచి మంచి స్పందన వస్తోందని, ఫోన్‌చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి, అన్ని వివరాలు తెలియజేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్‌లో ఒక్క సైబర్ బాధితులు లేకుండా చేసి,"సీ -మిత్ర"ను బంద్ చేయాలన్నదే తామంతా పనిచేస్తున్నామని ఆమె చెప్పారు.




## సత్తిరెడ్డిని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 19):అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్ రెడ్డి సత్తిరెడ్డిని పరామర్శించిన మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. అనారోగ్య కారణాలవల్ల అకస్మాత్తుగా గచ్చిబౌలిలోని ఓమేధా ఆస్పత్రిలో చేరడంతో వారి కుటుంబ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, సూర్ రెడ్డి జంగారెడ్డి, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గచ్చిబౌలిలోని హాస్పిటల్ కు వెళ్లి సత్తిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లను మెరుగైన చికిత్స అందించాలని కోరారు. సూర్ రెడ్డి సత్తిరెడ్డి ఆరోగ్యం పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేస్తూ త్వరగా కోలుకొని, ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## పశువులకు చికిత్సలు చేయించుకోవాలి

**- పర్వతాపూర్ సర్పంచ్ అశోక్**




కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 19): రైతులు తమ పశువులకు అవసరమైన చికిత్సలు చేయించుకోవాలని పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ కోరారు. సోమవారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో ఉచిత పశు గర్భకోశవ్యాధి చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత పశువైద్య శిబిరాలతో పశువైద్య సిబ్బంది రైతుల వద్దకే వస్తున్నారని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ పశువులకు చికిత్సలను ఉచితంగా చేయించుకోవాలని సర్పంచ్ అశోక్ అన్నారు.శిబిరంలో పశువులకు ఉచితంగా గర్భకోశవ్యాధి చికిత్సలు చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, గ్రామస్థులు మరాఠీ సిద్ధు, శ్రీనివాస్ రెడ్డి, ఈసరి మల్లేష్, కావలి శ్రీను, పత్తి రాములు, నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చాకలి ఈశ్వరయ్య, కర్రోళ్ల వెంకటయ్య, కాశ అంజనేయులు, డబ్బు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాటలతో కాదు ప్రభుత్వం చేసిన పనులతో పాలనను ప్రజలు కొలుస్తారు

**★మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 19): హడాహుడి మాటలతో కాదు ప్రభుత్వం చేసిన పనులతో ప్రజలు పాలనను కొలుస్తారని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనల రైతు బంధు,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్య శ్రీ,గురుకులాలు వంటి ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రచారం కోసం కాదు,ప్రజలు అనుభవించిన తీరు స్పష్టంగా కనబడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటనలు ఎక్కువ,ఫలితాలు తక్కువని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు పదేళ్ల సుస్థిరమైన పాలన, రెండేళ్ళ గందరగోళ పాలనను పోల్చి చూస్తున్నారని మహేందర్‌రెడ్డి తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**-బీజేపీ వీడి బీఆర్ఎస్‌లో చేరిన మిట్ట రంగారెడ్డి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) : మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరిగిద్ద వార్డుకు చెందిన బీజేపీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మిట్ట రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు, కుటుంబ సభ్యులు బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు మాజీ మంత్రి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రెండేళ్ల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస పార్టీపై ప్రజల్లో ఎంతో నమ్మకముందని, పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చైర్మెన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మిట్ట రంగారెడ్డి మాట్లాడుతూ....స్వంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని, చేవెళ్ల చైర్మెన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, నాయకులు మాణిక్యరెడ్డి, చాకలి కృష్ణ, నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, దండు సత్తి, బ్యాగరి నర్సింలు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఎందుకు చర్చించలేదు

● చట్టపరంగా ఇవ్వలేనప్పుడు పార్టీ పరంగానైనా ఇస్తామని ఎందుకు ప్రకటించడం లేదు ● మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం ● మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకపోతే మూడు పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం ● బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిన్న మేడారంలో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చించలేదని, బీసీ రిజర్వేషన్లపై చర్చించకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్వహించడం బీసీలను మరోసారి దగా చేయడ మేనని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఫైర్ అయ్యారు. సోమవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరి మారకపోతే భవిష్యత్తులో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఇక ఎన్నికలైనా నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్పష్టంగా హామీ ఇచ్చి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయించడం అంటే బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిందని ఆయన మండిపడ్డారు బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిన బిజెపి, టిఆరచవతీతీచస్ పార్టీలు, ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థించడం చాలా సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు మద్దతిచ్చిన అఖిలపక్ష పార్టీలు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే ఏ రాజకీయ పార్టీ కూడా సడిచప్పుడు చేయకుండా మౌనం పాటిస్తున్నాయని, ఈ పార్టీలకు బీసీల పైన కపట ప్రేమ ఉందని మున్సిపల్ ఎన్నికల విషయంలో తేలిపోయింది అన్నారు. మెస్సి ఆట కోసం హైదరాబాదుకు వచ్చిన రాహుల్ గాంధీ బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న హైదరాబాద్ కు వచ్చి ఎందుకు స్పందించడం లేదన్నారు బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు చేస్తుంటే రాహుల్ గాంధీ కళ్ళుమూసు కుంటున్నాడా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బీసీలకు ద్రోహం తలపెడుతున్నాయని బీసీ రిజర్వేషన్లు తగ్గడానికి స్థానిక ఎన్నికలు జరగడానికి ఈ రెండు పార్టీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లే కారణమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. చట్టపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇవ్వలేకపోతే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పి పార్టీ గుర్తులతో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీపరంగా జనాభా దామాషా ప్రకారం 56% టికెట్లు ఇస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు,లేదంటే కాంగ్రెస్ ను బీసీలు ఇక జన్మలో నమ్మరని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇక ముగిసిన అధ్యయంగా మిగిలిపోతుందని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల 42 శాతం సాధించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని రెండు రోజుల్లోనే జేఏసీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమం ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, అధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జేఏసీ కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, జజుల లింగం గౌడ్, బుదాని సదానందం, మాదేశి రాజేందర్, తారాకేశ్వరి, జిల్లెల నరసింహ, గూడూరు భాస్కర్, సంధ్యారాణి, సిద్ధాంతం శ్యామల, శైలజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విజయలక్ష్మి, రాజేశ్వరి,వెంకటేష్, శ్రీనివాసాచారి, గజ్జల సత్యం గౌడ్, జే. వెంకటయ్య,జే. వెంకటమ్మ, నర్సమ్మ, అంజమ్మ, బీవీ, అలవేల, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు

## ఎన్ పీఆర్ డీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఉమ్మర్ ఖాన్ పిలుపు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : హక్కుల సాధన కోసం వికలాంగులు రాజీ లేని పోరా టాలు తప్పవని, దీనికి సన్నద్ధం కావాలని హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి.ఉమ్మ ర్ ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం నేరేడ్ మెట్ లోని విద్యా సంస్థల ప్రాంగణంలో ఎన్ పీ ఆర్ డీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఆయ న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల పోరాట ఫలి తంగా వికలాంగులు సాధించుకున్న హక్కుల ను పాలకులు కాలరాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల సంక్షే మానికి ఉన్న చట్టాలను ప్రభుత్వాలు అమ లు చేయడం లేదని ఆయన విమర్శించారు. పాలకుల అసమర్థ విధానాల వల్లే సమాజం లో వికలాంగులు ద్వితీయశ్రేణి పౌరులుగా బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. వికలాంగుల విద్యా అభివృద్ధిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుందని, ఉన్న త విద్యా అవకాశాలు లేక వికలాంగులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని వాపోయారు. వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాట్లు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. విక లాంగుల సంక్షేమం కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, వికలాంగు లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. వికలాంగుల హక్కుల సాధన కోసం ఎన్ పీ ఆర్ డీ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఉమర్ ఖాన్ కొనియాడారు. ఎన్ పీ ఆర్ డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకట్, ఎం.అడివయ్యలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగు లకు ఇచ్చిన హామీలను ఇకనైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 25 నెలలు అవుతున్న పెన్షన్ పెంచ లేదని, పెంచుతామన్న పెన్షన్ల కోసం 44 లక్షల మంది లబ్ధిదారులు ఎదురు చూస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం గర్హనీయమ న్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫ లమైందని విమర్శించారు. స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నాగలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ నూతన ట్రాఫిక్ డి.సి.పి.-1 గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అవినాష్‌కుమార్‌ను శుభాకాంక్షలు తెలిపిన నగర సి.పి. వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ నగర పోలీస్ కమీషరేట్‌ను పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో నగర పోలీస్ కమీషరేట్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అయిన ట్రాఫిక్ డి.సి.పి.-1( ఖైరతాబాద్-సికింద్రాబాద్ లా అండ్ ఆర్డర్ జోన్ల పరిధి)గా అవినాష్‌కుమార్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా ట్రాఫిక్ డి-సి.పి.-1 అవినాష్‌కుమార్ ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా నూతన ట్రాఫిక్ డి.సి.పి.-1 అవినాష్‌కుమార్‌కు శుభకాంక్షలు తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అవినాష్‌కుమార్‌ను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ సాదారంగా ఆహ్వానించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వాహనదారులకు,ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని నగర పోలీస్ కమీషనర్ తగిన దిశా నిర్దేశం చేశారు.

## టిఎన్జీవో హైదరాబాద్ జిల్లా నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టిఎన్జీవో హైదరాబాద్ జిల్లా యూనిట్ నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తన నివాసంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్,ఎం.సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్,ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీలు ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా,సిటీ యూనిట్‌లకు కేటాయించిన స్థలాల అంశాన్ని అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని సమస్యలను దశలవారిగా త్వరలోనే పరిష్కరిస్తామని,యూనియన్లకు భూమి కేటాయింపు ప్రక్రియను పరిశీలిస్తామని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, నాల్గవ తరగతి సంఘం ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్‌హసన్,సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కె. శ్రీకాంత్,రామ్ కిషన్, కొండల్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,శైలజా,కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్,ఓమర్‌ఖాన్,బి.శంకర్, వైదిక్,జ్ఞానేశ్వర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): క్రీడలు స్నేహభావంతో పాటు, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని కొత్తగూడలో క్రికెట్ ప్రిమియర్ లీగ్ సీజన్-8 ముగింపు కార్యక్రమంలో గె లుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి బొక్క సురేందర్‌రెడ్డి 30 వేలు, రెండవ బహుమతి మాల్లారెడ్డి 20 వేలు,ట్రోపీలు సౌడపు శేఖర్ గౌడ్‌లు సంయుక్తంగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత చెడు మార్గంలో వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలు కలుగుతాయని తెలిపారు.గ్రామంలో క్రీడాకారులకు తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జట్ల స్పాన్సర్లు, యువకులు పాల్గొన్నారు.